



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
డిసెంబరు 8, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 10 | వెల 4/-




## తక్కువ ధరకే భూములు లాక్కునే కుట్ర

హరీశ్‌రావు ఎదుట ఆర్‌ఆర్‌ఆర్ నిర్వాసితుల ఆవేదన

ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం: హరీశ్‌రావు



## బీజేపీ చీఫ్‌గా ఖట్టర్ లేదా చౌహాన్!

రేసులో రాంమాధవ్ కూడా..

తెలుగు రాష్ట్రాల్లోనూ నాయకత్వ మార్పులు!




## తెలంగాణకు ఇద్దరు కొత్త ఐఏఎస్‌లు



# నడ్డా.. అడ్డగోలు మాటలొద్దు

### కేసీఆర్ తరహాలో మీరూ నోరు జారొద్దు

బీజేపీ అధ్యక్షుడికి సీఎం రేవంత్ హితవు బీజేపీ రాష్ట్రాల్లో ఏడాదిలో 55,413



- ఉద్యోగాలిస్తే ఢిల్లీలో క్షమాపణ చెబుతా ప్రధాని మోదీకి ఇదే నా సవాల్
- బీఆర్ఎస్, కేసీఆర్‌ని నకలు కొడుతున్న ఈటల, కిషన్‌రెడ్డి
- దొంగల సోపతితో దొంగల బండి ఎక్కొద్దు
- కేసీఆర్.. అధికారం ఉంటే ఉప్పొంగడం లేకుంటే కుంగిపోవడం తగదు
- మేం మీలా కాదు.. విపక్షంగా పోరాడాం
- దుష్ప్రచారాన్ని కార్యకర్తలు తిప్పికొట్టాలి
- నల్లగొండ బహిరంగ సభలో సీఎం రేవంత్
- మూసీని ప్రక్షాళన చేయకపోతే నల్లగొండలో ఎవరూ బతకరని వ్యాఖ్య

నల్లగొండ, డిసెంబరు 7 : "అడ్డగోలుగా మాట్లాడొద్దు నడ్డా.." అంటూ సీఎం రేవంత్‌రెడ్డి బీజేపీ జాతీయ అధ్యక్షుడిని హెచ్చరించారు. కేసీఆర్ తరహాలో మాట్లాడొద్దంటూ హితవు పలికారు. "నడ్డా తెలంగాణ గడ్డ మీద అడ్డగోలుగా మాట్లాడవద్దు. ఆయన్నే కాదు.. ప్రధాని మోదీనీ సవాల్ చేస్తున్నా. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యంలో ఏడాదిలో 55,143 ఉద్యోగాలు ఇచ్చాం. మీ పార్టీ 23 ఏళ్లుగా అధికారంలో ఉన్న, మీరే స్వయంగా 13 ఏళ్ల పాటు సీఎంగా ఉన్న గుజరాత్‌లో ఇలా ఇచ్చారా? మీ పార్టీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా ఒక్క ఏడాదిలో ఇన్ని ఉద్యోగాలిచ్చినట్లు నిరూపించగలరా? అలా నిరూపిస్తే, నేను ఢిల్లీ నడిబొడ్డున నిలబడి మీకు క్షమాపణ చెబుతా" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధానికి సవాల్ చేశారు. శనివారం నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లిలో

(మిగతా 2వ పేజీలో)



# మభ్యపెట్టి.. అధికారంలోకి

## ప్రజలకు మోసపూరిత హామీలివ్వడమే కాంగ్రెస్ నైజం

- తెలంగాణ, కర్ణాటక, హిమాచల్‌లో.. ఇలానే గెలిచింది.. రేవంత్ సర్కారు మోసాలను ఎండగట్టేందుకే వచ్చా
- అప్పులతో రాష్ట్రాన్ని నడిపిస్తున్నారు.. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి నడుం బిగించాం
- ఒక్కసారి బీజేపీ అధికారంలోకి వస్తే.. శాశ్వతంగా ఉంటుంది.. హైదరాబాద్ బహిరంగసభలో పార్టీ జాతీయాధ్యక్షుడు నడ్డా
- రేవంత్, కేసీఆర్ కవలలు.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల డీఎన్ఏ ఒక్కటే.. కాషాయజెండా ఎగురవేసే దాకా పోరాటం : కిషన్‌రెడ్డి
- మంత్రుల్లో సగం మంది అర్బన్ నక్సల్సే.. ఉద్యోగాలు ఎక్కడిచ్చారు? పాకిస్థాన్.. బంగ్లాదేశ్‌లోనా?: బండి సంజయ్

హైదరాబాద్, డిసెంబరు 7 : ప్రజలకు మోసపూరిత హామీలిచ్చి, మభ్యపెట్టి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డా ఆరోపించారు. అబద్ధాల పునాదుల మీద ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని దించేవరకు బీజేపీ కార్యకర్తలు పోరాడుతారని హెచ్చరించారు. తెలంగాణలో ఏడాదిగా ఉన్న ప్రభుత్వం మోసాలను, అబద్ధాల పాలనను ప్రజల ముందు ఎండగట్టేందుకు తాను వచ్చానన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో బీజేపీ బహిరంగసభ నిర్వహించింది. ఈ సభలో జేపీ నడ్డాతోపాటు కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్ తదితర బీజేపీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నడ్డా ప్రసంగిస్తూ.. తెలంగాణతోపాటు హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలోనూ కాంగ్రెస్ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని విమర్శలు గుప్పించారు. హిమాచల్‌లో కార్మికులకు పాత పింఛను పథకం, ఐదు లక్షల ఉద్యోగాలని చెప్పి మోసగించిందని, కర్ణాటకలో అంగన్‌వాడీలకు రూ.15 వేలు ఇస్తామని మోసం చేసిందన్నారు. తెలంగాణలో ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు, రైతులకు రూ.15వేలు, కౌలు రైతులకు రూ.12 వేలు, నిరుద్యోగులకు భృతి ఇస్తామని మోసపూరిత హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. అందుకే వీరిని తాను మాయలోళ్లని అంటున్నానని ఎద్దేవా చేశారు. మహిళలకు ప్రతీ నెలా రూ.2,500 ఇస్తామన్న

(మిగతా 2వ పేజీలో)

# అట్టహాసంగా విజయోత్సవాలు


3 రోజుల పాటు ముగింపు వేడుకలు.. హెచ్ఎండీఏ భారీ ఏర్పాట్లు

నేడు సాగర్ తీరంలో ఎయిర్ షో.. రేపు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

హైదరాబాద్‌లో లక్ష మందితో బహిరంగ సభ

ఏడాది ప్రజాపాలనలో ఎంతో సంతృప్తి.. ఎక్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

విద్యుద్దీపాల వెలుగుల్లోహైదరాబాద్.. తొలి రోజు ఆకట్టుకున్న కార్యక్రమాలు





## అదుపుతప్పి పల్టీకొట్టి చెరువులోకి దూసుకెళ్లిన కారు

- 5గురు యువకుల దుర్మరణం.. ఒకరు సురక్షితం
- అందరూ స్నేహితులే.. 19-23 ఏళ్ల మధ్య వయస్కులే
- యాదాద్రి జిల్లా భూదాన్ పోచంపల్లి వద్ద ఘోరం

కొత్తపేట, డిసెంబరు 7 : ఆ ఆరుగురూ స్నేహితులు! అంతా కలిసి సరదాగా కార్లో షికారు చేయాలనుకున్నారు. ఎవరికి వారు తల్లిదండ్రులకు ఏదో చెప్పి ఇంట్లోంచి బయటపడ్డారు. కార్లో రయ్‌మంటూ దూసుకెళ్తుండగా ఓ మూల మలుపు వద్ద అదుపు తప్పిన వాహనం చెరువులోకి దూసుకెళ్లింది. ఆరుగురిలో

(మిగతా 2వ పేజీలో)

## తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణకు రండి

- మాజీ సీఎం కేసీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందజేసిన పొన్నం
- ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి పిలుపు.. గంటపాటు అక్కడే
- కేసీఆర్ కోరడంతో భోంచేశా.. ఆప్యాయంగా మాట్లాడారు:మంత్రి



మర్కుక్, హైదరాబాద్, డిసెంబరు 7 : తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం కోసం బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుకు రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానం పలికింది. సోమవారం జరిగే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి విచ్చేయాలంటూ కేసీఆర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానించారు. ఇందుకు ఆయన శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫాంహౌసకు వచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వాన పత్రికను అందజేశారు. మంత్రి వెంట ప్రభుత్వ ప్రొటోకాల్ ప్రజా సంబంధాల సలహాదారు హర్కర వేణుగోపాల్, ఇతర అధికారులు ఉన్నారు. మంత్రి, అధికారులు గంటపాటు ఫామ్‌హౌసలోనే ఉన్నారు. అనంతరం పొన్నం విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ, ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమాలకు రావాలంటూ ప్రభుత్వం తరఫున విపక్షనేత కేసీఆర్‌ను ఆహ్వానించినట్లు చెప్పారు. తెలంగాణ సమాజంలోని పరస్పర గౌరవం అనే భావనకు పెద్దపీట వేస్తూ, అలాగే తెలంగాణ సమాజాన్నంతా వేడుకలో భాగస్వామ్యం చేయాలన్న ఉద్దేశంతో కేసీఆర్‌కు ఆహ్వానం పలికామని వివరించారు. కేసీఆర్ తమతో చాలా ఆప్యాయంగా మాట్లాడారని చెప్పారు. భోజనం

(మిగతా 2వ పేజీలో)

# నూతన వధూవరులు సాయి చందన - వివేకానంద రెడ్డి లను ఆశీర్వదించిన మాజీమంత్రి, సూర్యపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్) : హైదరాబాదులోని మనసురాబాద్ డివిజన్ పరిధిలో గల కేబీఆర్ కన్వెన్షన్ హాల్లో మోత్కూర్ మాజీ జెడ్పిటిసి గోరుపల్లి శారద–సంతోష్ రెడ్డి కూతురు సాయిచందన– వివేకానంద రెడ్డి ల వివాహ వేడుకకు తమ కుటుంబ సభ్యులుతో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ లు. ఈ వివాహ వేడుకకు మోత్కూరు మాజీ ఎంపీపీ రచ్చ కల్పన లక్ష్మీ నరసింహ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి కూడా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మోత్కూర్ బిఆర్ఎస్ మండల నాయకులు రమేష్, సొమ్మలు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



# నడ్డా.. అడ్డగోలు మాటలొద్దు



బ్రాహ్మణవెల్లంల–ఉదయసముద్రం ఎత్తిపోతల పథకాన్ని, దామరచర్ల మండలం వీర్లపాలెంలో నిర్మితమవుతున్న యాదాద్రి థర్మల్ పవర్‌స్టేషన్ యూనిట్–2లో విద్యుత్తు ఉత్పత్తిని రేవంత్ ప్రారంభించారు. నల్లగొండలో వైద్య కళాశాల భవనాన్ని ప్రారంభించారు. అనంతరం నల్లగొండలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. బీజేపీ నేతలు కిషన్‌రెడ్డి, ఈటల.. కేసీఆర్, బీఆర్ఎసని నకలు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. "ఈటల, కిషన్‌రెడ్డీ.. మీరు మారండి. దొంగల సోపతి పట్టి దొంగల బండి ఎక్కకండి.. మీకున్న గౌరవం పోగొట్టుకోకండి" అని రేవంత్ పేర్కొన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఒక్క ఏడాదిలో రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, బీజేపీ పాలిత ఏ రాష్ట్రంలోనైనా ఇలాంటి పథకం ఒక్కటి అమలు చేసినట్లు నిరూపిస్తే, తనతోపాటు తన మంత్రివర్గ సహచరులందరితో కలిసి ఢిల్లీ వెళ్లి క్షమాపణ చెబుతామని సవాల్ చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దివాలా తీయించారని, వారి హయాంలో చేసిన అప్పులను క్రమపద్ధతిలో తీర్చు తూ, ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని చెప్పారు. అధికారంలో ఉంటే ఉప్పొంగడం, లేకపోతే కుంగిపోవడం తగదని కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా.. తాము జనంలోనే ఉన్నామని, ప్రజల తరఫున పోరాడామని.. కేసీఆర్‌లా ఫాంహౌసలో విశ్రాంతి తీసుకోలేదని చెప్పారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ తన పాత్ర పోషించాలని, ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని అన్నారు. పాలనలో లోపాలుంటే విమర్శించాలని సీఎం ఆహ్వానించారు. కాంగ్రెస్ నేతలు ఎవరూ ఇలా సభకు రాకుండా పోలేదన్నారు. నాడు ప్రతిపక్ష నాయకుడిగా జానారెడ్డి సభలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి సూచనలు, సలహాలిచ్చారని.. దారితప్పిన రోజు నిలదీసి పోరాడారని గుర్తుచేశారు. మా ఎమ్మెల్యేలను గుంజుకున్నా మల్లు భట్టి విక్రమార్క సీఎల్పీ నేతగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహా పంచపాండవులను వెంటబెట్టుకొని మీపై ధైర్యంగా పోరాడారని, నిలదీశారని, సలహాలిచ్చారని రేవంత్ చెప్పారు.

### గాలి బ్యాచ్‌ని తయారు చేసి వదిలారు

'మీరు మీ పాత్రని పోషించకపోగా, గాలి బ్యాచ్‌ని తయారు చేసి వదిలారు. వారేం మాట్లాడుతున్నారో మీరు వింటున్నారా?' అని కేసీఆర్‌ని సీఎం ప్రశ్నించారు. ప్రభుత్వం ఏం చేసినా వాళ్లు వద్దంటున్నారని, ప్రాజెక్టులకు భూసేకరణ వద్దంటున్నారని, కంపెనీలు వద్దంటున్నారని, పెట్టుబడులు వద్దంటున్నారని, గ్రూప్–4, గ్రూప్–1 వేస్తామంటే వద్దంటున్నారని.. వద్దనడం తప్ప వాళ్లకేమీ తెలియడం లేదన్నారు. వారి తీరు సరైందో కాదో తెలంగాణ సమాజం ఆలోచించాలని పిలుపునిచ్చారు. అసలు తెలంగాణ ఉద్యమం జరిగిందే ఉద్యోగాల కోసం కాదా? అని రేవంత్ నిలదీశారు. 1200 మంది ఆత్మబలిదానాలు చేసుకున్నది భవిష్యత్ తరాల బాగు కోసమే కానీ, ఆ కుటుంబంలో నలుగురి కోసం కాదు కదా? అని ప్రశ్నించారు. ఇదే నల్లగొండ గడ్డకు చెందిన శ్రీకాంతాచారి బలిదానం చేసుకున్నది, ఇషాన్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, పోలీస్ కిష్టయ్యలు ఆత్మార్పణలు చేసుకున్నది భవిష్యత్ తరాల కోసం కాదా? అని నిలదీశారు.

### యాసంగిలోనూ సన్నాలే వేయండి

యాసంగిలోనూ రైతులు సన్న ధాన్యమే సాగు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎంత సన్న ధాన్యం పండించినా ప్రభుత్వమే కొంటుందని, అంతేకాకుండా క్వింటాకు రూ.500 బోనస్ కూడా ఇస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో వరి వేస్తే ఉరేనని చెప్పి రైతులను ఇబ్బంది పెట్టారని, కానీ తాము వరి వేయాలని, సన్న వడ్లే పండించాలని చెబుతున్నామని రేవంత్ అన్నారు. రాష్ట్రంలో వచ్చే ఏడాది నుంచి హాస్టళ్లలో, గురుకులాల్లో పిల్లలకు సన్న బియ్యమే పెడతామని చెప్పారు. ఇక్కడ పండిన సన్న బియ్యమే మన పిల్లలకు పెడదామని అన్నారు.

# మభ్యపెట్టి.. అధికారంలోకి

హామీ, షాదీ ముబారక్, తులం బంగారం, లక్ష రూపాయల నగదు ఏమైందని ప్రశ్నించారు. అప్పులు చేసి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని పేర్కొంటూ.. అధికారంలో ఉన్నంతకాలం అప్పులతో నడిపిద్దామని, ఆ తర్వాత సంగతి తర్వాత అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ధోరణి ఉందని విమర్శించారు. తెలంగాణకు రూ.1.60 లక్షల కోట్లు గ్రాంట్‌గా ఇచ్చామని నడ్డా తెలిపారు. స్మార్ట్ సిటీలు వరంగల్, కరీంనగర్‌లకు రూ.27 వేల కోట్లు కేటాయించామని, వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, రైల్వేలకు ఆర్థిక సహకారం అందించామన్నారు. మూడు వందేభారత్ రైళ్లు, జాతీయ రహదారులు, బీబీనగర్‌లో ఎయిమ్స్ వంటి ప్రాజెక్టులను కేంద్రం మంజూరు చేసిందని వెల్లడించారు. దేశంలోని 19 రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలు ఉండగా, 6 రాష్ట్రాల్లో ఎన్డీయే అధికారంలో ఉందన్నారు. తెలంగాణలో బీజేపీ ఒక్కసారి అధికారంలోకి వస్తే ఇక శాశ్వతంగా అధికారంలోనే ఉంటుందని, ఈ మేరకు రాష్ట్రంలో కమలాన్ని వికసింపజేయాలని కార్యకర్తలకు నడ్డా పిలుపునిచ్చారు.

### రేవంత్, కేసీఆర్ కవలలు: కిషన్‌రెడ్డి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ కవల పిల్లల్లాంటివారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో కనిపించిన అదే అహంకారం, అదే కుటుంబపాలన, అదే అవినీతి కాంగ్రెస్ పాలనలోనూ కొనసాగుతోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్, బీఆర్ఎసల డీఎన్ఏ ఒకటేనని, అవి ఒకే తానుముక్కలని ఆరోపించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించింది కానీ, అవి గాలి మాటలేనని ఏడాది

# అట్టహాసంగా విజయోత్సవాలు

**3 రోజుల పాటు ముగింపు వేడుకలు.. హెచ్ఎండీఏ భారీ ఏర్పాట్లు**

**నేడు సాగర్ తీరంలో ఎయిర్ షో.. రేపు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ**

**హైదరాబాద్‌లో లక్ష మందితో బహిరంగ సభ**

**ఏడాది ప్రజాపాలనలో ఎంతో సంతృప్తి.. ఎక్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి**

**విద్యుద్దీపాల వెలుగుల్లోహైదరాబాద్.. తొలి రోజు ఆకట్టుకున్న కార్యక్రమాలు**



హైదరాబాద్, డిసెంబరు 7 : కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన– విజయోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. విజయోత్సవాల ముగింపు వేడుకలు శనివారం నుంచి సోమవారం వరకు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ వేడుకల్లో ప్రజలు కూడా భాగస్వాములయ్యేలా కార్యక్రమాలను రూపొందించారు. మూడు రోజుల పాటు వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. తొలి రోజైన శనివారం సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీత కచేరి, ఫుడ్, హస్తకళలు, సాంస్కృతిక స్టాళ్లు ఏర్పాటు చేశారు. రెండో రోజైన ఆదివారం భారత వైమానిక దళం ఆధ్వర్యంలో ఎయిర్ షో, రాహుల్ సిప్లిగంజ్‌తో సంగీత కచేరి, ఫుడ్, ఇతర స్టాళ్లు ఉంటాయి. మూడో రోజైన సోమవారం తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ, సీఎం బహిరంగ సభ, డ్రోన్ షో, బాణసంచా, ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ సంగీత కచేరి, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. విజయోత్సవాలకు హెచ్ఎండీఏ భారీ ఏర్పాట్లు చేసింది. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్, హెచ్ఎండీఏ గ్రౌండ్స్ వేదికగా పలు సంగీత, సాంస్కృతిక, వినోద కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. శనివారం హుస్సేన్‌సాగర్ తీర ప్రాంతాలన్నీ విద్యుద్దీపాలతో దేదీపమాన్యంగా వెలుగొందాయి. ఆయా ప్రాంతాల్లో పెద్దఎత్తున ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్లకు సందర్శకులు పోటెత్తారు. రాష్ట్ర సచివాలయం, బీఆర్‌కేభవన్‌లు త్రివర్ణ విద్యుద్దీపాలతో ఆకట్టుకుంటున్నాయి. హెచ్ఎండీఏ గ్రౌండ్‌లో ప్రముఖ సంగీత దర్శకుడు వందేమాతరం శ్రీనివాసతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక, ఆహార, హస్తకళల స్టాల్స్ సందర్శకులతో నిండిపోయాయి.

### నేడు వైమానిక ప్రదర్శన

విజయోత్సవ సంబరాల వేళ ఆదివారం సాయంత్రం 4 గంటలకు భారత వైమానిక దళం ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్ వద్ద వైమానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. హుస్సేన్‌సాగర్‌పై విమాన విన్యాసాల ట్రయల్ రన్ నిర్వహించారు. ఆదివారం సాయంత్రం ఎయిర్ షోను అద్భుతంగా నిర్వహించేందుకు కెప్టెన్ అజయ్ దాశరథి బృందం చర్యలు చేపడుతోంది. ఈ షోలో తొమ్మిది సూర్యకిరణ్ విమానాలు పాల్గొననున్నాయి. ఎయిర్‌షోను వీక్షించేందుకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సకల ఏర్పాట్లూ చేయాలని సీఎస్ శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. ఎయిర్ షో ముగిసిన తర్వాత ప్రముఖ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ నేతృత్వంలో సంగీత కచేరి నిర్వహించనున్నారు.

### రేపు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

సచివాలయంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. సోమవారం సాయంత్రం 6.05 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని సీఎస్ శాంతికుమారి తెలిపారు. ఐమ్యాక్స్ పక్కన గల హెచ్ఎండీఏ గ్రౌండ్‌లో లక్ష మంది స్వయం సహాయక సంఘాల మహిళలతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నారు. ఆ తర్వాత ఎన్టీఆర్ మార్గ్‌లో డ్రోన్ షో నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నారు. హుస్సేన్‌సాగర్‌లోనే పెద్దఎత్తున బాణసంచా కాల్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా కార్యక్రమాల అనంతరం ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ నేతృత్వంలో సంగీత కచేరీ ఉండనుంది. ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్డులో ఫుడ్ స్టాళ్లతో పాటు హస్తకళల, సాంస్కృతిక, పలు ప్రభుత్వ విభాగాలకు చెందిన స్టాళ్లను ఏర్పాటు చేయనున్నారు. విజయోత్సవ సంబరాలకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశారు.



రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన జరిగే తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారిని రాష్ట్ర బీసీ సంక్షేమం మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ఆహ్వానించారు. ఇదే అంశంపై కేసీఆర్‌ను ఆహ్వానించడానికి ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ బృందానికి మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వంశీధర్ రావు తదితరులు సాదర స్వాగతం పలికారు. తన నివాసానికి వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి లంచ్ ఆతిథ్యమిచ్చి కేసీఆర్ గౌరవించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించి ఢిల్లీలో జరిగిన ఉద్యమ జ్ఞాపకాలను ఇరువురు నేతలు నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ వెంట ప్రభుత్వ ప్రోటోకాల్, ప్రజా సంబంధాల సలహాదారుడు హర్కర వేణుగోపాల్, డిపార్ట్మెంట్ ఆఫ్ ప్రోటోకాల్ డైరెక్టర్ వెంకట్రావు తదితరులు ఉన్నారు.

# అదుపుతప్పి పల్టీకొట్టి చెరువులోకి దూసుకెళ్లిన కారు

ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. ఒక యువకుడు మాత్రం అద్దాలు పగులగొట్టి ఈదుకుంటూ ఒడ్డుకు చేరి ప్రాణాలు దక్కించుకున్నాడు. ఎల్లలెరుగని ఉత్సాహంలో మితిమీరిన వేగం, నిర్లక్ష్యంతో కూడిన డ్రైవింగ్ ఇలా ఐదు కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. యాదాద్రి జిల్లా భూదాన్‌పోచంపల్లి సమీపంలో ఈ ఘోరం జరిగింది. మృతులంతా 19–23 ఏళ్ల మధ్య వయస్కులే.. హైదరాబాద్ వాస్తవ్యులే! బాధితుల కుటుంబసభ్యులు, స్థానికుల వివరాల ప్రకారం ఎల్బీనగర్‌కు చెందిన వంశీ (23), మజీద్‌గల్లీలో నివాసం విఘ్నేశ్ (21), హర్షవర్ధన్ (19), ఆర్టీసీ కాలనీకి చెందిన అక్షయ్ (19), వాస్తుకాలనీ సిరినగర్‌కు చెందిన వినయ్ (20), మణికంఠ చిన్నప్పటి నుంచి స్నేహితులు. వీరంతా శుక్రవారం పొద్దున ఓ చోట కలుసుకున్నారు. వంశీకి కారు ఉండటంతో సరదాగా బయట తిరిగొద్దామనుకున్నారు. ఆ రోజు ఉదయం 11:30కు అంతా కలిసి కారులో బయల్దేరారు. వంశీనే కారు నడిపాడు. రాత్రి ఎవ్వరూ ఇంటికి వెళ్లలేదు. ఆ రోజు రాత్రి వీరంతా భూదాన్‌పోచంపల్లిలో తిరిగారు. శనివారం తెల్లవారుజామున 2 గంటలకు ఓ చోట టీ తాగారు. ఆ సమయంలో ఏదైనా తినాలనిపించి టిఫిన్ సెంటర్ కోసం వెతగ్గా ఎక్కడా తెరిచి ఉండకపోవడంతో తినేందుకు కొత్తగూడెం వెళ్లారు. అక్కడా టిఫిన్ దొరక్కపోవడంతో తెల్లవారుజామున నీరా తాగితే బాగుంటుందని అనుకొని అందుకోసం మళ్లీ భూదాన్‌పోచంపల్లికి బయలుదేరారు. వీరు ప్రయాణిస్తున్న వాహనం తెల్లవారుజామున 4:45కు జలాల్‌పూర్ శివార్లోని చెరువుకట్టపై ఓ మలుపు వద్ద అదుపు తప్పి.. పల్టీ కొట్టి చెరువులో పడింది. కారు ముందు సీట్లో కూర్చున్న మణికంఠ మినహా డ్రైవింగ్ చేస్తున్న వంశీ, వెనకాల కూర్చున్న వీరమళ్ల విఘ్నేశ్, హర్షవర్ధన్, అక్షయ్, వినయ్ మృతిచెందారు. ముందుసీట్లో కూర్చున్న మణికంఠ కార్లో నుంచి బయటపడి సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నాడు. మిగతా ఐదుగురికి ఈత రాకపోవడంతోనే మృత్యువాతపడినట్లుగా భావిస్తున్నారు.

### రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

పేట్‌బషీరాబాద్: స్నేహితుడి ఇంటి వద్ద శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన హైదరాబాద్‌లోని గుండ్లపోచంపల్లిలో శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. గుండ్లపోచంపల్లి నివాసి అయిన దొంతరి కార్తిక్‌రెడ్డి(26) ప్రైవేట్ ఉద్యోగం చేస్తుంటాడు. నెల్లూరు జిల్లాకు చెందిన ఆరుద్ర అనిల్(21) అనే ఆటో డ్రైవర్ ఇక్కడ అద్దెకు ఉంటున్నాడు. వీరిద్దరు శుక్రవారం రాత్రి కొంపల్లిలో ఉండే రాకేశ్ అనే వ్యక్తి ఇంటికి ఫంక్షన్‌కు వెళ్లారు. రాత్రి భోజనం చేసి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో వారి బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కనున్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టింది. కార్తిక్ అక్కడే మృతిచెందగా... కొన ఊపిరితో ఉన్న అనిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. మద్యం తాగి వాహనం నడపడమో, సెల్‌ఫోన్ మాట్లాడుతూ నడపడమో ప్రమాదానికి కారణమై ఉంటుందని పోలీసులు చెప్తున్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణకు రండి

సమయానికి ఫామ్‌హౌసకు వెళ్లామని.. తప్పకుండా భోజనం చేయాలని తమను ఆయన కోరడంతో భోజనం చేశామని వెల్లడించారు. తెలంగాణ తల్లి విగ్రహంపై బీఆర్ఎస్ నాయకులు పలు విమర్శలు చేస్తున్నారంటూ విలేకరులు ప్రశ్నించగా.. పొన్నం సమాధానం ఇస్తూ రాజకీయంగా ఇలాంటివి బయట మాట్లాడుకోవడం సహజం అని, కేసీఆర్‌తో భేటీ సందర్భంగా ఈ విషయం తమ మధ్య చర్చకు రాలేదని చెప్పారు.

### గవర్నర్, కేంద్రమంత్రిని ఆహ్వానించిన పొన్నం

ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో పాల్గొనాలంటూ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను ప్రభుత్వం ఆహ్వానించింది. మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రొటోకాల్ ప్రజా సంబంధాల సలహాదారు హర్కర వేణుగోపాల్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురశెట్టి శనివారం రాజ్‌భవన్లో గవర్నర్‌ను కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని పొన్నం ప్రభాకర్ రాజ్‌భవన్ దిల్ కుశా అతిథి గృహంలో కలుసుకున్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో పాల్గొనాలని, తెలంగాణ తల్లి విగ్రహ అవిష్కరణకు రావాలని కిషన్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందించారు.

# బీజేపీ చీఫ్‌గా ఖట్టర్ లేదా చౌహాన్!

న్యూఢిల్లీ, డిసెంబరు 7 : బీజేపీ అధిష్ఠానం సంస్థాగత మార్పులకు రంగం సిద్ధం చేసిందా? జేపీ నడ్డా స్థానంలో.. బీజేపీ చీఫ్‌గా మనోహర్‌ఖట్టర్ లేదా శివరాజ్ చౌహాన్ అధ్యక్ష పదవిని అధిరోహించనున్నారా? రేసులో రాంమాధవ్ కూడా ఉన్నారా? ఈ ప్రశ్నలకు పార్టీ వర్గాలు అవుననే చెబుతున్నాయి. వచ్చే నెలాఖరులోగా పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎంపిక, ఆఫీస్ బేరర్ల పునర్వ్యవస్థీకరణ పూర్తవనున్నట్లు వెల్లడిస్తున్నాయి. అంతేకాదు.. వచ్చేనెల మొదటి వారానికి రాష్ట్రాల వారీగా అధ్యక్షుల నియామకాలు పూర్తవుతాయని వివరిస్తున్నాయి. వచ్చే నెలలో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఖట్టర్ లేదా శివరాజ్‌ను నియమించే అవకాశాలున్నట్లు చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న రాంమాధవ్ కూడా అధ్యక్ష రేసులో ఉన్నారు. ఒకవేళ ఆయనకు చాన్స్ రాకుంటే.. బీఎల్ సంతోష్ స్థానంలో ఆయనను సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శిగా అవకాశాలున్నట్లు చెబుతున్నారు. బీఎల్ సంతోష్ 2019 నుంచి ఈ పదవిలో కొనసాగుతున్నారు. ఇక రాష్ట్రాల్లో నాయకత్వ మార్పుల్లో భాగంగా తెలుగు రాష్ట్రాలతోపాటు.. గుజరాత్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఉత్తరాఖండ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కేరళల్లో అధ్యక్షులు మారే అవకాశాలున్నాయి.

# సిద్ధిపేటలో బీసీ రాజ్యాధికార సమితి రౌండ్ టేబుల్ సమావేశం

## ముఖ్యఅతిథిగా హాజరుకానున్న వ్యవస్థాపక అధక్షులు దాసు సురేశ్...

## మీడియా సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా కోఆర్డినేటర్ ముదిగొండ శ్రీనివాస్ వెల్లడి...



సిద్ధిపేట జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్) : తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాహకంగా ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్త బీసీ ముఖ్యనాయకుల సమావేశాన్ని ఆదివారం సిద్ధిపేటలో నిర్వహిస్తున్నామని బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి మెదక్ జిల్లా కో ఆర్డినేటర్ ముదిగొండ శ్రీనివాస్ తెలిపారు.. ఉమ్మడి మెదక్ జిల్లా క్షేత్రస్థాయి బీసీ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం తేదీ 8 12 2024 ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు సిద్ధిపేటలోని మార్కండేయ దేవాలయం పద్మశాలి భవనంలో జరగనుందని శ్రీనివాస్ తెలిపారు . ప్రస్తుతం తెలంగాణలో బీసీ ఉద్యమం ఊపందుకున్నదని, పెద్ద సంఖ్యలో బీసీలను సర్పంచులుగా ఎంపీటీసీ లుగా జెడ్పీటీసీ లుగా గెలిపించుకోవడానికి అవసరమైన నాయకత్వ శిక్షణను, పూర్తిస్థాయి జిల్లా కమిటీలను ఏర్పాటు చేయడానికి బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపకులు దాసు సురేశ్ మరియు ప్రముఖ బీసీ నాయకులు. వక్తలు సిద్ధిపేటలో నిర్వహించే రౌండ్ టేబుల్ కార్యక్రమానికి విచేస్తున్నారని శ్రీనివాస్ మీడియా కు తెలిపారు ..ఈ కార్యక్రమానికి ఉమ్మడి మెదక్ జిల్లాలోని సిద్ధిపేట, సంగారెడ్డి జిల్లా పరిధిలోని అన్ని కుల సంఘాల పెద్దలు మేధావులు రిటైర్డ్ ఉద్యోగులు అన్ని పార్టీల రాజకీయ నాయకులు విచ్చేసి రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు . శనివారం సిద్ధిపేటలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా బీసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ ముదిగొండ శ్రీనివాస్, కొత్వాల్ నరేందర్ చేర్యాల మల్లికార్జున్, కో కన్వీనర్స్ మార్క శ్రీనివాస్ అంతగిరి కనకయ్య తూముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటులో బి.సి బిల్లు పెట్టాలి దేశవ్యాప్తంగా కులగణన చేయాలి

## పంచాయతీరాజ్ ఎన్నికలలో బి.సి.లకు 42% కేటాయించాలని పెద్దయెత్తున ఆందోళనకు హెచ్చరిక. బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : పార్లమెంటులో బి.సి బిల్లు పెట్టాలని, దేశ వ్యాప్తంగా కులగణన చేయాలని, పంచాయతీరాజ్ ఎన్నికలలో బి.సి లకు 42% కేటాయించాలని, దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. భువనగిరి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన అగ్రకులాలకు ఒకే రోజులో బిల్లు పెట్టి ఆఘ-మేఘాల మీద 10 శాతం రిజర్వేషన్లు పెట్టారు. కాని బి.సి లకు చట్ట సభలలో రిజర్వేషన్లు పెట్టాలని 30 సం.రాలుగా పోరాడుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ దేశంలో బి.సి లను బిచ్చగాళ్ళను చేశారని విమర్శించారు. బి.సిలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండ గొర్రెలు %-% బర్రెలు %-%పందులు %-% పెన్షన్లు ఇచ్చి ఓట్లు వేయించుకొని బి.సిలను శాశ్వత బిచ్చగాళ్ళను చేస్తున్నారని విమర్శించారు చివరకు కులగణన చేసి బీసీల జనాభా కూడా లెక్కించడానికి ఈ అగ్రకుల ప్రభుత్వాలకు మనసు రావడం లేదు. లెక్కలు తీస్తే రిజర్వేషన్లు పెంచవలసి వస్తుందని భయపడుతున్నారు. ప్రజలకు, కుక్కలకు, ఇతర జంతువులకు లెక్కలు ఉన్నవి కానీ బీసీలు ఎంతమంది ఉన్నారో లెక్కలు లేవన్నారు. బీసీలకు కేంద్రస్థాయిలో ఒక్క స్కీము కూడా లేదు. కాలేజీ కోర్సుల్లో చదివే విద్యార్థులకు ఫీజులు కూడా మంజూరు చేయడం లేదు. భారతదేశం అగ్ర దేశంగా తయారవుతుందని గొప్పలు చెప్పుకుంటున్న నేతలు చదువుకునే పేద పిల్లలకు ఫీజులు కూడా కట్టే స్థితిలో లేదన్నారు. రాజ్యాంగ రచన సమయంలోనే బి.సిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాలలో రిజర్వేషన్లు పెడితే ఎంతో ప్రగతి జరిగేది. కులతత్వం కనీస స్థాయికి వచ్చేది. బి.సిలకు ఏయే రంగాలాలో అన్యాయం జరిగిందో చూద్దాం. ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి వారి జనాభా ప్రకారం రాజకీయ రంగంలో ప్రాతినిధ్యం కల్పించాలి. కానీ మనదేశంలో 56 శాతం జనాభా కలిగిన బీసీలకు ఇంతవరకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించకుండా ఈ కులాలను అణచిపెట్టారు. ప్రపంచంలో అణచివేతకు వివక్షకు గురైన అన్ని వర్గాలకు, అన్ని రంగాలలో వాటా ఇచ్చి ఇతర అభివృద్ధి చెందిన వర్గాలతో సమానంగా అభివృద్ధి చేశారు. కానీ మనదేశంలో పీడిత కులాలను ఇంకా అంది వేయడానికి చూస్తున్నారు తప్ప అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, వార్డు మెంబర్లలో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం కు పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50శాతం సీలింగ్ అని చెప్పి పెంచకుండా తప్పించుకోవడానికి వీలులేదు. ఇప్పటికే అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టి 50 శాతం సీలింగ్ పై పార్లమెంటు రాజ్యాంగ సవరణ చేసింది. అగ్ర కులాలకు రిజర్వేషన్లు పెంచడానికి మూడు రోజులలో లోక్ సభ, రాజ్యసభలో రాజ్యాంగ సవరణ చేసి రాష్ట్రపతి సంతకం చేశారు. కాని 50 శాతం జనాభా గల బీద కులాలకు రాజ్యాంగ సవరణ చేయరా! మన దేశంలో ఇదేమి న్యాయమని ప్రశ్నించారు. అసెంబ్లీలో చట్టం చేసి 42 శాతం పెట్టవచ్చని ఆర్. కృష్ణయ్య అభిప్రాయపడ్డారు. అవసరమైతే అన్ని పార్టీలు సహకరించడానికి సిద్ధంగా ఉన్నా యున్నవి. పార్లమెంట్ రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే గ్రామస్థాయి నుంచి ఉద్యమిస్తామని తెలిపారు. పార్లమెంటులో బి.సి. బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బీసీ లకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లను రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు బి.సి.ల జనాభా ప్రసాదం 27శాతం నుండి 56 శాతంకు పెంచాలని కోరారు. పంచాయతీరాజ్ సంస్థలో బి.సి. రిజర్వేషన్లను 22 శాతం నుంచి 50 శాతంకు పెంచాలి. ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని కోరారు.బి.సి.ల విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్ల పై ఉన్న క్రిమి లేయర్‌ను తొలగించాలని, బి.సి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బీసీల అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలని, ఎస్సీ /ఎస్టీ అట్రా సిటీ యాక్ట్ మాదిరిగా బి.సి.లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బి.సి. యాక్టు తీసుకురావాలని, ప్రపంచీకరణ సరళీకృత, ఆర్థిక విధానాలు రావడం పారిశ్రామికీకరణ వేగవంతంగా జరగడం ప్రైవేటు రంగంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చాయి. అందుకే ఎస్సీ/ఎస్టీ /బి.సి.లకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. సుప్రీం కోర్టు- హై కోర్టు జడ్జీల నియామకాలలో ఎస్సీ/ ఎస్టీ బి.సి.లకు రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రంలో బి.సి.లకు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్ షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలి. రాష్ట్రాలకు 80 మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.కేంద్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్ బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జనాభా లెక్కల లో బి.సి. కులాల వాది లెక్కలు సేకరించాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ సంఘం జాతీయ సంఘం బీసీ కన్వీనర్ గుజ్జ కృష్ణ,పల్లగొర్ల మోదీరాందేవ్,వేముల రామకృష్ణ, నందగోపాల్, ఉదయ్, జయంతి, రవి యాదవ్, పుట్టా వీరేష్, గుండెబోయిన సురేష్,వంశీ, జంగయ్య,బాలస్వామి,బాలయ్య, తదితరులు పాల్గొన్నారు తదితరులు పోల్గొన్నారు.



## జంపాల రాజేష్‌కు ఓయూ డాక్టరేట్ ప్రధానం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 7... ఫణిగిరి గ్రామం నాగారం మండలం సూర్యాపేట జిల్లా కు చెందిన జంపాల రాజేష్ న్యాయ శాస్త్ర విభాగంలో లీగల్ ఇష్యూస్ రిలేటింగ్ టు బ్యాక్వర్డ్ క్లాసెస్ ఇన్ ఇండియా : స్పెషల్ రిఫరెన్స్ టు తెలంగాణ రాష్ట్రంలి " ఆ అనే విషయంపై విశ్రాంత ఆచార్య రామారావు పర్యవేక్షణలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా బడుగు సామాజిక వర్గాలకు న్యాయం ఏ విధంగా అందించాలి అనే విషయంపై పరిశోధన గ్రంథం ఉపయోగ పడుతుందని... బిసి పోరాట నాయకులు ఆర్ కృష్ణయ్య తెలిపారు. అదేవిధంగా ఈ పరిశోధనగ్రంథం ఒక మోడల్ గా వివిధ రాష్ట్రాలకు ఉపయోగపడుతుందని ప్రశంసించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిశోధనలు జంపాల రాజేష్ చేయాలని సామాజిక స్పృహ ఉన్న జంపాల రాజేష్ భవిష్యత్లో బహుజన సామాజిక వర్గాలకు సాహయ సహకారలందించాలని న్యాయ శాస్త్ర విభాగం చెందిన ప్రొఫెసర్లు సహచర రీసెర్చ్ స్కాలర్స్ కోరారు..

## భారత జాగృతి జిల్లాస్థాయి సమావేశానికి బయలుదేరిన జాగృతి బృందం





కల్వకుర్తి డిసెంబర్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి:- హైదరాబాదులోని భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత గారి నివాసంలో జరిగిన జిల్లా స్థాయి భారత జాగృతి ముఖ్య నాయకుల సమావేశానికి నాగర్ కర్నూల్ జిల్లా నుండి దారమోని గణేష్ ఆధ్వర్యంలో కవిత వద్దకు తరలి వెళ్లడం జరిగింది. ఈ సమావేశంలో భవిష్యత్తులో జాగృతి తరపున చేయబోయే కార్యక్రమాలను గురించి, భవిష్యత్తు ప్రణాళికలను గురించి కవితక్క పలు సూచనలను చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ భారత జాగృతి బృందం దారమోని గణేష్, చిలుక మంజుల,తాండ్ర సుశీల,అల్లుడు కృష్ణ , ప్రియాంక,చెక్కరి పర్వతాలు గౌడ్ ,కృష్ణ, రవి,జగపతి, శేఖర్ గౌడ్ ,ఆంజనేయులు, నరసింహ,శ్రీశైలం,యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన బండి రాజు ముదిరాజ్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 07 : రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరులు విజయం సాధించారు.రాజగోపాల్ రెడ్డి ప్రధాన అనుచరుడు చౌటుప్పల్ మున్సిపల్ తంగడపల్లి గ్రామానికి చెందిన బండి రాజు ముదిరాజ్ నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఘనవిజయం సాధించాడు.తన విజయానికి సహకరించిన జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి,ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నల్గొండ ఎంపీ కుందూరు జయవీర్ రెడ్డిలకు ఎన్నికకు కష్టపడ్డ ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ మైన్స్ అండ్ సాండ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేద్దాం!

### వాహనాలు గమ్యం చేరే దాకా ప్రభుత్వం భద్రత కల్పించాలి

### రాష్ట్ర ఉపాధ్యక్షులు పందుల యాదగిరి గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : ఇసుక లారీ యజమానుల సమస్యలు, రాష్ట్ర ప్రభుత్వ వైఖరి అంశంపై నేడు ఎల్ బి స్టేడియం పక్కన బషీర్బాగ్ లో తెలంగాణ మైన్స్ అండ్ సాండ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర సదస్సు కు ముఖ్య అతిథులుగా తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎమ్మెల్సీ కోదండరాం హాజరవుతారు తెలిపారు. తెలంగాణ మైన్స్ అండ్ సాండ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి దామోదర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తుమ్మల పవన్ కళ్యాణ్ రెడ్డి,ఉపాధ్యక్షులు పందుల యాదగిరి గౌడ్, సుర్వి లింగస్వామి గౌడ్ ఆధ్వర్యంలో జరుగు రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమానికి అతిథులుగా రాష్ట్ర లారీ యజమానుల సంఘం అధ్యక్షులు మంచిరెడ్డి రాజేందర్ రెడ్డి, సామాజిక తెలంగాణ ప్రింట్ చైర్మన్ వెన్నపూజ పరశు రాజు, లారీ యజమానుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి సలావుద్దీన్, తెలంగాణ లారీ యజమానుల సంఘం అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, అడ్వైజర్ దబ్బేటి రాములు గౌడ్, మల్లికార్జున్ జర్నలిస్ట్ తదితరులు పాల్గొన్నారు



## శబరిమల మహాపాదయాత్ర పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 7 : శబరిమల మహాపాదయాత్ర పూర్తయిన సందర్భంగా రాయికల్ పట్టణం నుండి బయలుదేరిన అయ్యప్ప భక్తులు విజయవంతంగా తమ యాత్రను ముగించారు. ఈ మహాపాదయాత్రను ప్రతి ఏడాది శబరిమల ఆలయాన్ని సందర్శించేందుకు భక్తులు నిర్వహిస్తారు. ఈ యాత్రలో అయ్యప్ప భక్తులు కఠిన నియమాలను పాటిస్తూ, భక్తి, భవ్యతలతో ముందుకు సాగుతారు.రాయికల్ పట్టణం నుండి ప్రారంభమైన ఈ యాత్రలో భక్తులు పాల్గొన్నారు.1250 కిలోమీటర్ల దూరం కాలి నడకన నడిచి, వారు శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకుని, తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఐదోసారి దీక్షను ధరించిన రామాజీపేట గ్రామానికి చెందిన మామిడిపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ... ఆత్మీయత, ఆధ్యాత్మికతతో కూడిన ఈ యాత్ర భక్తుల జీవితాలలో ప్రాముఖ్యమైన సందర్భంగా నిలుస్తుందనీ, ఈ మహాపాదయాత్ర సందర్భంగా భక్తులు అయ్యప్ప మాలలు ధరించి, కష్టనష్టాలను తట్టుకొని పాదయాత్ర కొనసాగించారనీ, ఈయాత్ర భక్తులకు ఆధ్యాత్మిక శాంతి, ఆత్మానందం కలిగించిందని అన్నారు.




## రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన కుమ్మరి పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 7 : జగిత్యాల లోని పురాతన ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో రాయికల్ మండలంలోని కుమ్మరిపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్ బోధనోపకరణాల విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికై జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ , డీసీఎం ఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి రాము గార్ల చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, పీఆర్ టీయూ జిల్లా అధ్యక్షుడు ఆనందరావు, ప్రధాన కార్యదర్శి అమర్ నాథ్ రెడ్డి, రాష్ట్ర బాధ్యులు పొన్నం రమేష్, మండల అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య తదితరులు అభినందించారు.



## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి :: రాయికల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 7 : షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెలమ కులాన్ని కించపరుస్తూ నాన రకాలుగా దూషించడంతో, శనివారం రోజున జగిత్యాల జిల్లా రాయికల్ మండల వెలమ సంఘం కోశాధికారి దుగ్యాల రమాపతి రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్, చేసిన వ్యాఖ్యలకు రాయికల్ పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే శంకర్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశామని అన్నారు. ఈ సందర్భంగా వెలమ కులాన్ని దూషించిన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ తక్షణమే క్షమాపణ చెప్పి, తన పదవికి రాజీనామా చేయాలని లేనియెడల వెలమ కులస్తుల నుండి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాయికల్ పట్టణ మండల వెలమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సంఘం సభ్యులు జకీలేటి హరీష్ రావు, సంతోష్ రావు, రవీందర్ రావు, రాజశేఖర్ రావు, సతీష్ రావు, యాచమనేని శ్రీనివాస్ రావు, సాగర్ రావు, లక్ష్మణరావు, రత్నాకర్ రావు, వేణు రావు, జీవన్ రావు, వై.కిరణ్ రావు తదితరులు పాల్గొన్నారు..

# జగిత్యాలకు జవహర్ నవోదయ స్కూల్ ప్రకటించిన మోడీ

### తెలంగాణలో విద్యాసంస్థల బలోపేతానికి మోడీ కృషి

### ప్రధానమంత్రి మోడీ, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఎంపీ అరవింద్ కు పాలకభిషేకం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 7 : నిజామాబాద్ పార్లమెంట్ లోని జగిత్యాల జిల్లాకి మరియు నిజామాబాద్ జిల్లాకి జవహర్ నవోదయ స్కూల్ ప్రకటించిన సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంగడి బజార్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి మరియు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి వారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణి మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లాలో ఎంతోమంది విద్యార్థుల కల ఈ జవహర్ నవోదయ స్కూల్ ప్రస్తుతం ఈ నవోదయ స్కూల్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒకటి మాత్రమే ఉంది, కానీ ప్రధాని నరేంద్ర మోడీ జగిత్యాల జిల్లా కి నవోదయ స్కూల్ ప్రకటించి ఎంతోమంది విద్యార్థుల కల నెరవేర్చడం జరిగింది. మా ఎన్నికల సమయంలో మేము వాగ్దానం చేసాము కానీ మేము ఓడిన, ఎంపీ ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపీ అరవింద్ ధర్మపురి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసే పార్టీ కాదు మాట ఇచ్చి మడమ తిప్పకుండా చేసి చూపించే పార్టీ మా భారతీయ జనతా పార్టీ, జగిత్యాల జిల్లాలో ఎంతోమంది విద్యార్థుల కలని నెరవేర్చిన నాయకులు మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ మరియు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన్ కి, జగిత్యాల జిల్లాలో మంజూరు కృషిచేసిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి, రాయికల్ మండల అధ్యక్షులు అన్నవేని వేణు, పాక్స్ చైర్మన్ ముత్యంరెడ్డి, మంగళారపు లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీటీసీలు ఆకుల మహేష్, రాజనాల మధు, శ్రీకాంత్ రెడ్డి, సామల్ల సతీష్, బన్న సంజీవ్, కురుమ మల్లారెడ్డి, పట్టణ మరియు మండల పదాధికారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య కురుమ భవన్ ఓపెనింగ్ కార్యక్రమానికి భారీగా తరలి రావాలి

### రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు సిద్ధార్థ కురుమ

మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ డిసెంబర్ 7 : ఈనెల 14 తారీకు రోజున హైదరాబాద్ కోకపేటలో దొడ్డి కొమురయ్య కురుమ భవన్ ఓపెనింగ్ కార్యక్రమం ఉంటుంది దీనికి సంబంధించి మహేశ్వరం ఎడిటర్లు కురుమ సంఘం మీటింగ్ జరిగినది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు సిద్ధార్థ కురుమ మహేశ్వర మండల కురుమ సంఘం అధ్యక్షులు రాయప్ప ,సత్తయ్య పాల్గొనడం జరిగింది కుర్మ సంఘ భవనం ఓపెనింగ్ కార్యక్రమానికి భారీ ఎత్తున కురుమల తరలిరావాలని చెప్పి కోరడం జరిగింది. ఈ కార్యక్రమం మహేశ్వరం గ్రామ కురుమ సంఘం ఆధ్వర్యంలో జరిగినది



# మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావును కలిసిన త్రిబుల్ ఆర్ బాధితులు, రైతులు

### సింగల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 07 : తెలంగాణ మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును రీజనల్ రింగ్ రోడ్డు బాధితులు రైతులు తన నివాసంలో కలిశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం నడుచుకోవడం లేదని నిబంధనలకు విద్దూరంగా భూసేకరణ సర్వే నిర్వహిస్తుందని వివరించారు. పత్రాలపై బలవంతంగా సంతకాలు సేకరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్ట ప్రకారం కాకుండా తక్కు వ ధరకే భూములు లాక్కుంటున్నారని చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి కోరగా త్రిబుల్ ఆర్ బాధితులకు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును అండగా నిలబడాలని కోరారు. తమ అండగా ఉంటామని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు భరోసా ఇచ్చారు. తనంతరం మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ బాధితులు, రైతులతో సమావేశం. ఆర్ఆర్ఆర్ విషయంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీని, ఎన్నికల తర్వాత మాట తప్పిన వైఖరిని త్రిబుల్ ఆర్ బాధితులు వివరించారు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యేలు ఎవరూ కూడా తమ బాధను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట తప్పి, నిబంధనలకు విరుద్ధంగా సర్వేలు నిర్వహిస్తున్నారని, భూసేకరణ పత్రాలపై బలవంతంగా సంతకాలు పెట్టిస్తున్నారని బాధను వెలిబుచ్చారు. భూసేకరణ చట్టం అమలు చేయకుండా, తక్కువ ధరకే భూములు లాక్కునే కుట్ర చేస్తున్నారని వివరించారు. తమ సమస్య పట్ల ప్రభుత్వాన్ని అసెంబ్లీలో నిలదీయాలని కోరారు. ఈ సందర్భంగా బాధితులకు ధైర్యం చెప్పి ఎన్నికల హామీలో చెప్పిన విధంగా కాంగ్రెస్ మాట నిలుపుకునే వరకు బాధితులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చాను. ఉత్తర దిక్కు త్రిబుల్ ఆర్ బాధితులకు న్యాయం చేస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన హామిని నిలబెట్టు కోవాలని ప్రియాంకా గాంధీ, సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డిలను బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో బాధితులకు కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ గారి చేత హామీ ఇప్పించి ఇప్పుడు మాట మార్చడం దుర్మార్గం. త్రిబుల్ ఆర్ ఏర్పాటు విషయంలో ఉత్తర భాగంలో 40 కిలోమీటర్లకు బదులుగా 28 కిలో మీటర్లను పరిగణనలోకి తీసుకోవడం వల్ల చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మధ్య నుండి రోడ్డు వెళ్లడం వలన మున్సిపాలిటీ రెండు భాగాలుగా విడిపోతున్నది. బాధితులు రెండు పంటలు పండించే పచ్చని పొలాలను, ఇండ్లు, ప్లాట్లను కోల్పోతున్నా ప్రభుత్వం కనికరించడం లేదు. చౌటుప్పల్ వద్ద జంక్షన్ రింగు గతంలో 78 ఎకరాల్లో ఉంటే ఇప్పుడు 184 కు పెంచడం వల్ల పేదల భూములు, ప్లాట్లు కోల్పోతున్నారు. దీనికి గాను నష్టపరిహారం కూడా తక్కువ చెల్లిస్తున్నారు. ఎంపీగా ఉన్నపుడు కోమటి రెడ్డి గారు.. బాధితులతో కలిసి త్రిబుల్ ఆర్ మార్చాలని, రాయగిరి, చౌటుప్పల్ రైతులతో కలిసి ధర్నాలు చేశారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంలోనూ అలైన్మెంట్ మార్చుతామని హామీలు ఇచ్చారు. కానీ, ఇప్పుడేమో అదే పోలీసు బలగాలతో, నిర్బంధంగా రోడ్డుకు 28 కిలోమీటర్ల పరిధిలోనే సర్వే చేయించి, ఒప్పంద పత్రాల మీద సంతకాలు పెట్టాలని బలవంత పెట్టడం దుర్మార్గం. రైతులను కాదని సర్వేలు నిర్వహించడం, వారిని భయభ్రాంతులకు గురిచేయడం సిగ్గుచేటు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఏమార్చడం, మోసం చేయడం. నాడు ఫార్మా సిటీ అన్నారు, నేడు మాట మార్చి పచ్చటి పొలాల్లో చిచ్చు బెడుతున్నారు. గిరిజనుల బిడ్డలను జైళ్ల పాలు చేశారు. నాడు త్రిబుల్ ఆర్ రోడ్డు అలైన్మెంట్ మార్చు అన్నారు నేడు మాట మార్చి, నిర్బంధాల మధ్య భూసేకరణ కొనసాగిస్తున్నారు. రేవంత్ రెడ్డి గారూ.. మాట మార్చడమే మీ విధానమా? ప్రజలను మభ్య పెట్టడమే కాంగ్రెస్ పద్దతా ? భువనగిరి లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రియాంక గాంధీ గారితో త్రిబుల్ ఆర్ భూములు కోల్పోయిన రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పించారు. కానీ, అధికారంలోకి రాగానే బాధితుల పట్ల కర్కశంగా వ్యవహరిస్తూ తీవ్ర మానసిక క్షోభకు గురి చేస్తున్నారు. వేధిస్తూ దాడులకు దిగుతున్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి హామీ అమలు చేయండి. లేదంటే బాధితుల ఆగ్రహానికి గురికాక తప్పదు. దక్షిణ దిక్కున 40 కిలోమీటర్లు పరిగణలోకి తీసుకున్నట్లుగానే, ఉత్తర భాగాన పరిగణలోకి తీసుకోవాలని రైతుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేదంటే భూములు కోల్పోతున్న రైతులకు సంతృప్తి కలిగేలా పరిహారం అందించి, వారి పూర్తి అంగీకారంతో భూ సేకరణ జరపాలని ఈ విషయంలో ప్రభుత్వం దిగిరాకుంటే బాధితుల పక్షాన బి ఆర్ ఎస్ పోరాటం చేస్తుందని హెచ్చరిస్తున్నాం. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బాధితుల గొంతును వినిపిస్తాం. ప్రభుత్వాన్ని నిలదీస్తాం. సమస్య పరిష్కరించే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుంది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ త్రిబుల్ ఆర్ రోడ్డు బాధితులు ఈరోజు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గారిని హైదరాబాదులో ఆయన నివాసంలో కలిసి సమస్యలను విన్నవించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, మందోళ్ల గూడెం మాజీ ఉపసర్పంచ్ బోరం ప్రకాష్ రెడ్డి, సంద గళ్ళ మల్లేష్, జాల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు...

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా 5214 ఓట్ల మెజారిటీతో గెలుపు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 7... ఇటీవలే యూత్ కాంగ్రెస్ పదవి కోసం జరిగిన తీవ్ర పోటీలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నిఖిల్ సాయి మొత్తం 11198 ఓట్లు సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నాకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదలు తెలియజేస్తున్నానని అన్నారు, నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన ఈ పదివిని సరైన పద్ధతిలో చేస్తాను , మేడ్చల్ మల్కాజిగిరి లో యువతకు ఎటువంటి సహాయం కావాలన్నా నావంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. తెలంగాణలోనే ప్రధాన కార్యదర్శి పోటీలో మొదటి స్థానం లో ఉన్నని ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు ...

## పాఠశాలలోని మధ్యాహ్న భోజనాలను పరిశీలించిన రాయికల్ తహశీల్దార్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 7 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ల మధ్యాహ్న భోజనాన్ని రాయికల్ తహశీల్దార్ యం.ఎ. ఖయూమ్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన రికార్డు లను, బియ్యం నిల్వ ఉంచిన రూంను పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. మధ్యాహ్న భోజన అమలు పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని రుచిచూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, టి.వై. ఎం.ఎస్.యు రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, టి. నరేష్, ప్రమీల, జియావుద్దీన్, హన్మంతరావు, ఎద్దండి రమేష్ రెడ్డి, స్వర్ణలత, శ్రీలత, నీరజ, నాగలక్ష్మి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ కట్టడాలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి

శంకర్‌పల్లి: డిసెంబర్ 07: (వార్త మిర్రర్): అక్రమ కట్టడాలు తొలగించాలని శంకర్ పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు మాశెట్టి చంద్రమణి, మాశెట్టి గౌతమ్, మాశెట్టి అభిలాష్ లు శనివారం పురపాలక సంఘం కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ పరిధిలోని హైదరాబాద్ రోడ్డు సర్వే నెంబర్ 198 సాయిబాబా థియేటర్ ఎదురుగా అక్రమ కట్టడాలు రోడ్డుకు షెటర్లు కడుతున్నారని తెలిపారు. షటర్లకు ఎలాంటి పర్మిషన్ లేకుండా కడుతున్నారని షటర్ల కట్టడాన్ని వెంటనే నిర్మాణాలను ఆపి వేయాలని కమీషనర్ ను కోరారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటానని మున్సిపల్ కమిషనర్ హామీ ఇచ్చినట్టు వారు పేర్కొన్నారు.



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన స్ఫూర్తి ఫౌండేషన్

### అధైర్య పడవద్దు స్ఫూర్తి ఫౌండేషన్ అండగా ఉంటుంది-రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన గంటిల పద్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకొని స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ 5000/-వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించారు, ఈ సందర్భంగా విద్యావేత్త రాపర్తి సురేష్ గౌడ్ వార్త మిర్రర్ పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో అకాల మరణం చెందడం, అనారోగ్య కారణాలతో మరణించడం బాధాకరమని అన్నారు, నిరుపేద కుటుంబాలు ఎవరు ఆ ధైర్య పడుద్దని స్ఫూర్తి ఫౌండేషన్ మీకు అండగా ఉంటుందని తెలిపారు. బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం, బిఆర్ఎస్ నాయకులు, చిలువేరు ముత్యాలు, ఉప్పల శ్రీను, ఎడ్ల సత్తయ్య, చిలువేరు శంకర్, సోమన బోయిన చంద్రశేఖర్, చిలువేరు వెంకులు, చిలువేలు శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.




## శబరి అయ్యప్ప స్వామీ దర్శనానికి తరలి వెళ్లిన పలువురు అయ్యప్ప స్వాములు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 7... తార్నాక నుండి ఇరుముడి కట్టుకొని పలువురు అయ్యప్ప స్వాములు శబరిమలై దర్శనానికి తరలి వెళ్లారు. బిజెపి జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న, మల్లికంటి మణికంఠ మెట్టుగూడ లోని అయ్యప్ప టెంపుల్ కు వచ్చి ప్రత్యేక పూజలు అనంతరం ఇరుముడి సెలబ్రేషన్ లో పాల్గొన్నారు. నల్లగొండ జిల్లా కాంగ్రెస్ నాయకులు సురేష్ గౌడ్, అసెంబ్లీ కో కన్వీనర్ రాజేష్ నాయర్, బీజేవైఎం నాయకులు మని, చరణ్ రాజ్, మురళి రాజేష్, శ్రీనివాస్, లడ్డు, స్వామి,అశోక్, యాదగిరి, చందు,మల్లి కంటి మహేష్, ఆటో మల్లయ్య, రాజు, నరేష్, వెంకన్న, రమాదేవి, రేణుక, దేవేంద్ర, వి బిఐటీ కాలేజీ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### బిజెపి సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి



కల్వకుర్తి డిసెంబర్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి:- 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలులో ఘోరంగా విఫలం చెందిందని బిజెపి సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి ఆరోపించారు. శనివారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలు గారడి అని 6 అబద్ధాలు 66 మోసాలు మాదిరి పాలకులు,పాలన కాదు అని "మార్పు రాలే బతుకు మారలే" అని మాట్లాడారు. ఆరు గ్యారెంటీలు 100 రోజుల్లో అమలు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు కానీ మహిళలకు ఇస్తానన్న 2500 ఆర్థిక సహాయం,18 సంవత్సరాల నుండి నా అమ్మాయికి స్కూటీ,ఆడపిల్ల పెళ్లికి తులం బంగారం,కౌలు రైతులకు ఎకరాకు15000,వ్యవసాయ కూలీకి 12,000, ఆసరా పెన్షన్ 2000 నుంచి 4000, దివ్యాంగులకు పెన్షన్ 4000 నుంచి 6 వేలకు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు,ఇందిరమ్మ ఇల్లు, మంజూరు చేస్తానని హామీ ఇచ్చి ఈ హామీలను తుంగలో తొక్కి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా విజయోత్సవాల పేరిట ప్రజలను మభ్య పెట్టేందుకు పూనుకున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక నియంతృత్వ పాలన కొనసాగుతుందని తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా వ్యతిరేక పాలన కు నిరసిస్తూ 8 తేదీన కల్వకుర్తి పట్టణంలో పెద్ద ఎత్తున బిజెపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఈ బైక్ ర్యాలీ లో ప్రజలు బిజెపి కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

# వైటీపీఎస్ లో ఒక యూనిట్‌లో విద్యుత్తు ఉత్పత్తిని ప్రారంభించిన సీఎం రేవంత్

### ఒక యూనిట్ ను జాతికి అంకితం చేసిన సిఎం రేవంత్









మిర్యాలగూడ డిసెంబర్ 7:-( వార్త మిర్రర్ ప్రతినిధి) : కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తైన, ప్రజాపాలన విజయోత్సవాలు ముగింపు సందర్భంగా నల్గొండ జిల్లా దామరచర్ల మండలంలోని వీర్లపాలెం గ్రామ శివారులో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో యూనిట్ 2 లో 800 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తిని శనివారం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రారంభించారు. విద్యుత్ స్టేషన్ ను జాతికి అంకితం చేశారు. యూనిట్ ప్రారంభ కార్యక్రమానికి జెన్కో అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. భారీ బందోబస్తు నిర్వహించారు. మధ్యాహ్నం 3.15 గంటలకు రావాల్సిన ముఖ్యమంత్రి 4.07 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా యాదాద్రి పవర్ ప్లాంట్ కు చేరుకున్నారు. 4.20 గంటలకు ప్రత్యేక కాన్వాయ్ ద్వారా పైలాన్ కు చేరుకొని ఆవిష్కరించి యూనిట్ 2 ద్వారా విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించి 800 మెగా వాట్ల విద్యుత్ ను గ్రిడ్ కు అనుసంధానం చేశారు. తిరిగి కాన్వాయ్ ద్వారా హెలిప్యాడ్ కు చేరుకొని 5 గంటలకు హెలికాప్టర్ లో తిరిగి నల్గొండకు వెళ్లిపోయారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో ముఖ్యమంత్రి గడిపారు. అందులో 40 నిమిషాలు స్టేషన్ లో తిరిగి అన్ని విషయాలు అడిగితెలుసుకున్నారు. సుమారు 4,000 మెగా వాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో సుమారు 30,000 కోట్ల రూపాయల వ్యయంతో 2016లో శంకుస్థాపన చేశారు. ఐదు యూనిట్లలో ప్రస్తుతానికి ఒక యూనిట్ ను ప్రారంభించారు. మిగిలిన 4 యూనిట్లు మార్చి నెలాఖరు లోగా పూర్తి చేయనున్నట్టు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, జైవీర్‌రెడ్డి, రాష్ట్ర ఇంధన శాఖ కార్యదర్శి, వైటీపీఎస్ చైర్మన్ సందీప్ సుల్తానియ, టీజీఎస్డీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్, సీఈ సమ్మయ్య, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఉన్నారు

# గౌరవ డాక్టరేట్ పొందిన బోదనపు నటరాజ్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిది డిసెంబర్ 7 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన బోదనపు నటరాజ్ కు హర్యానా రాష్ట్రానికి చెందిన ఎం.బి.ఆర్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ సతీష్ కుమార్, సినీ యాక్టర్ అండ్ డైరెక్టర్ డాక్టర్ మనోజ్ కుమార్ భాగ్య, సుప్రీంకోర్టు అడ్వకేట్ డాక్టర్ పూనం గోయల్, సెనేట్ మెంబర్ డాక్టర్ గణగల్ల విజయ్ కుమార్ చేతులమీదుగా అందజేశారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన నటరాజ్ విద్యతో పాటు కళారంగంలో విశిష్ట కృషి సల్పినందుకు ఈ డాక్టరేట్ ను అందించడం జరిగింది. చిన్నతనం నుండే పాటలంటే మక్కువతో, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో, గురువుల దీవెనలతో, విద్యలోనూ ఎం.ఎస్.సి.జంతు శాస్త్రం, ఎం.ఏ. తెలుగు, ఎం.ఏ.సమాజ శాస్త్రం, బి.ఇడి., ఎం.ఇడి., ఆహారం మరియు పోషణ కోర్సులు పూర్తి చేసి ప్రైవేట్ కళాశాలలో పనిచేస్తూ, అటు కళలోను, ఇటు కులవృత్తి లోనూ ఆరితేరాడు. నటరాజ్ కళారంగంలో జానపద గేయాలు, సామాజిక చైతన్య గీతాలు, ఉద్యమ గీతాలు రాస్తూ రచయితగా, పాటలు ఆలపిస్తూ గాయకుడిగా, లఘు చిత్రాలలో నటిస్తూ నటుడిగా, కళాశాలలో ఉపన్యాసకులుగా, వృత్తి కళాకారునిగా, చిత్రకారునిగా, బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించిన నటరాజ్ కు ఈ అరుదైన గౌరవం లభించింది. డాక్టరేట్ అందుకున్న నటరాజ్ తన జీవితంలో మరెన్నో పురస్కారాలను అందుకోవాలని పలువురు కళాకారులు, గురువులు, ఉపన్యాసకులు, మేధావులు, గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తూ అభినందనలు తెలియజేశారు.



## ఐద్వా ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా సెమినార్

మిర్యాలగూడ డిసెంబర్ 7:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డలో డిసెంబర్ 10 మానవ హక్కుల దినోత్సవ సందర్భంగా విద్యార్థులు మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని సెమినార్ శనివారం నిర్వహించారు. విద్యార్థులు, మహిళలు వృద్ధులపై జరుగుతున్న అత్యాచారాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి బాధ్యత వహించాలని భవిష్యత్తులో ఇలాంటి అఘాయిత్యాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదేనని ఐద్వా పట్టణ కార్యదర్శి పాదూరు గోవర్ధన అన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని ఉచిత బస్సు స్వాగతిస్తున్నాం కానీ బస్సుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని గ్రామాలకు బస్సులు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోని బస్సులను నడిపించాలని, మహిళా భరోసా 2,500 ప్రతి మహిళకు కల్పించాలని ఐద్వా టూ టౌన్ కార్యదర్శి పాదూరు గోవర్ధన ఐద్వా మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు గాదే పద్మమ్మ. ఐద్వా టౌన్ కమిటీ ఉపాధ్యక్షులు నేరెళ్ల కృష్ణవేణి, సహాయ కార్యదర్శి నేరెళ్ల సరిత, ఐద్వా నాయకురాళ్లు ఎన్.జానకమ్మ. కీర్తి. ఆకేశ్వరి, అచ్చమ్మ, ఎస్కె హనీఫా పాల్గొన్నారు

## కరెంట్ షాక్ తగిలి చింతల భారతమ్మ మృతి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 07 : చింతల భారతమ్మ భర్త గాలయ్య వయసు 50 సంవత్సరాలు కులం ముదిరాజ్ ,వృత్తి-కూలి జీవన సాగిస్తున్నారు. చౌటుప్పల్ మండలం తంగడపల్లి లో శనివారం రోజున ఉదయం 08:30 గంటలకు మృతురాలు ఉంటున్న ఇంటిలో సంపులో ఉన్న నీటిని ఇంటి పైన ఉన్న వాటర్ ట్యాంకు కు ఎక్కించడానికి మోటార్ కు ఉన్న విద్యుత్ కనెక్షన్ కు ఇంటిలోని విద్యుత్ కనెక్షన్ జాయింట్ చేస్తుండగా అప్పటికే మోటార్ స్విచ్ ఆన్ చేసి ఉండడం వల్ల ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి కిందపడిపోయింది. చుట్టుపక్కల వాళ్ళు గమనించి మృతురాలుని చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరీక్షించిన డ్యూటీ డాక్టర్ అప్పటికే మృతి చెందినట్లుగా ప్రకటించారు.

## అయ్యప్ప దీక్ష మాలధారణ స్వాముల
# నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 07 : శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో కార్యక్రమం నిర్వహించిన బ్రహ్మశ్రీ పగిడోజు రామాచార్యులు- భాగ్యలక్ష్మి బ్రహ్మశ్రీ సంతోష్ కుమార్ శాస్త్రి.అశ్విని అన్నప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వారికి ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణ దాత మాట్లాడుతూ అయ్యప్ప మాల వేయడం పూర్వజన్మలు చేసుకున్న పుణ్యఫలం అయ్యప్ప మాల వేసుకున్న వారికి అన్నదానం చేయడం మా అదృష్టం అయ్యప్ప అనుగ్రహంతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండి భక్తి మార్గంలో నడవాలని కోరినారు.అన్నదానం నిర్వకులు తొర్పునూరి నరసింహ గౌడ్, చెరకు అశోక్ గౌడ్,చెవగొని మహేష్ గౌడ్,ఐతగొని శ్రీను గౌడ్, సొప్పాజు మల్లేష్ చారి,కళ్లెం నాగరాజు గౌడ్, బత్తుల మల్లేష్ గౌడ్,పోల్దాస్ రాజు, మారగొని గణేష్ గౌడ్, చెరకు రాము గౌడ్, తొర్పునూరి మల్లేష్ గౌడ్,పబ్బు శ్రీకాంత్ గౌడ్,మలిగె రవి, ఉప్మాగుల శ్రీశైలం గౌడ్, మేకల అనిల్,దేశగొని రాజు, సన్నిధానం స్వాములు మీసాల శ్రీకాంత్, జగన్, చెరకు రాకేష్ గౌడ్, మలిగె సాయి, మార్గం శేఖర్, మోహన్ కృష్ణ,మాదగోని స్వామి, హర్ష గౌడ్, ఆప్పిడి శేఖర్ రెడ్డి పాల్గొన్నారు..



## ఘనంగా మణిత్‌రెడ్డి 10వ జన్మదిన వేడుకలు
## మణిత్ రెడ్డిని ఆశీర్వదించిన తాత మంగారెడ్డి- కమలమ్మ

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : హయత్ నగర్ డిపో రోడ్డు శ్రీ శ్రీనివాస కాలనీలో ప్రముఖ వ్యాపారవేత్త ప్రభాకర్ రెడ్డి-ప్రియాంక రెడ్డి చిన్న కుమారుడు మణిత్ రెడ్డి 10 వ బర్త్డే జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. జన్మదిన కార్యక్రమానికి తాత నాయనమ్మ. మంగారెడ్డి-కమలమ్మ-తల్లితండ్రులు ప్రభాకర్ రెడ్డి-ప్రియాంక రెడ్డి, కాలనీ చిన్నారులు, మణిత్ రెడ్డికి చిరు కానుకలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు చదువు మాత్రమే కాకుండా ప్రవర్తన, నడవడిక, సమాజం పట్ల బాధ్యత, తల్లితండ్రుల పట్ల గౌరవం విద్యా బోధించే ఉపాధ్యాయుల పైన గౌరవం తోటి విద్యార్థుల పట్ల స్నేహంతో, సహాయ సహకారాల వంటి గుణాలను పెంపొందించుకోవాలని, పిల్లల పెంపకం అలా ఉండాలని తెలిపారు ప్రభాకర్ రెడ్డి



## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. డిసెంబర్ 7 : మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 70 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన లిమాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక మేనమామ కట్నం కింద మేనకోడలకు ఇచ్చే పథకం లాగా కెసిఆర్ తీర్చిదిద్దిన పథకమని కానీ అట్టి పథకాన్ని ఆడపిల్ల పెళ్లి చేసిన కుటుంబ సభ్యులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా కెసిఆర్ ఇచ్చిన లక్ష రూపాయలతో పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తులం బంగారం ఇస్తామన్న మాట ఎక్కడ పోయింది ప్రభుత్వాన్ని నిలదీశారు కళ్యాణ లక్ష్మి చెక్కులు తీసుకున్న వారందరూ కూడా తులం బంగారం కోసం కచ్చితంగా ప్రభుత్వాన్ని నిలదీయాలని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని మీ దగ్గరికి వచ్చిన ప్రతి నాయకుడిని ఎక్కడ నా తులం బంగారం అని నిలదీయండి అని పిలుపునిచ్చారు.ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే వరకు ప్రజల పక్షాన పోరాడుతామని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీపులాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, బాలాపూర్ ఎమ్మార్వో, మీర్పేట్ మున్సిపల్ కమిషనర్, అధ్యక్షులు కామేష్ రెడ్డి, సిద్దాల లావణ్య, ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి, మరియు కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.





## సర్వ శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ డిసెంబర్ 7:-( వార్త మిర్రర్) : సర్వశిక్షా అభియాన్ లో పని చేస్తున్న అన్ని విభాగాల సిబ్బంది సమస్యలు పరిష్కరించకుంటే ఈ నెల 10 నుండి నిరవధిక సమ్మె చేపడతామని శనివారం స్థానిక ఎంఇఓ ఎల్.బాలునాయక్ కు సమ్మె నోటీసు అందజేశారు. అభియాన్ కింద గత 20 సంవత్సరాలుగా సీసీఓ, ఎంఐఎస్ -సిఓ, కెజివిబి, ఐఈఆర్పి, సిఆర్పిలు, పిటిఐ తదితర పోస్టుల్లో కాంట్రాక్టు ఉద్యోగాల్లో పని చేస్తున్నారని, ఇప్పటివరకు రెగ్యులర్ చేయలేదని ఆరోపించారు. ఉద్యోగులకు పే స్కేల్ ఇవ్వాలని, ప్రతి ఉద్యోగికి జీవిత భీమా రూ.10లక్షలు, ఆరోగ్య భీమా కింద 10లకలు ఇవ్వాలని కోరారు. తమ సమస్యలు పరిష్కరించకుంటే ఈ నెల 10 నుండి నిరవధిక సమ్మె చేపడతామని ఎంఒకు వినతిపత్రం సమర్పించారు. అభియాన్ ఉద్యోగులు నిరంజన్, జి.హరిత, పి.సైదా, నాగేందర్, గోవర్ధనచారి, రామకృష్ణ, వంశికిరణ్, రామకృష్ణ, ఉమాశంకర్ ఉన్నారు.

# మాజీ ఎంపీపీ మంచికంటి జనార్దన్ మరణం కాంగ్రెస్‌కు తీరనిలోటు

సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 7:( వార్త మిర్రర్ ) : నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ మంచికంటి జనార్దన్ శనివారం అనారోగ్యం కారణంగా మృతి చేందారు. ఈ నేపథ్యంలో నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ సభ్యులు నల్ల బ్యాడ్జిలు ధరించి సంతాపం వ్యక్తం చేస్తూ,పుష్పగుచ్చము ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీకి చేసిన సేవలు గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ,కార్యదర్శి ఏపూరి సతీష్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు సర్పంచ్ వంగూరు సత్తయ్య యాదవ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఏర్పుల సుదర్శన్,తుంబాయి తండా మాజీ సర్పంచ్,జరుపుల కవిత జగన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాచకొండ రమేష్ బాబు,జక్కడి మెగా రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ,చిలువేరు అంజయ్య,జక్కర్తి రాజు,బొమ్మరబోయిన రవికుమార్,అంతటి ఇస్తారు గౌడ్, ఉప్పల రాజయ్య, జక్కా నాగభూషణం, శ్రీరాముల మైసయ్య,కార్లపాటి వెంకటేశం గుప్తా,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మెగావాత్ రెడ్డి నాయక్,మండల కార్యదర్శి ఉప్పల నాగరాజు,యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కొండ నవీన్ గౌడ్,గునిగంటి రాజు గౌడ్,ఉష్కాగుల సాయిబాబా,బొడ్డుపల్లి వెంకటేశం, బోయిని యాదయ్య,కట్ట రాములు,అంద యాదయ్య యాదవ్,గుండమల్ల బలరాం,పాశం ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# మతసామరస్యాన్ని చాటిన ఖాదర్ అలీ





సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 7 ...మానికేశ్వర్ నగర్ కు చెందిన మిస్కిన్ బైతుల్ మాల్ ట్రస్ట్ చైర్మన్ ఖాదర్ అలీ మతసామరస్యాన్ని చాటారు. మానికేశ్వరీ నగర్ లోని ఏడు గుళ్ల దేవాలయంలో అయ్యప్ప స్వాములకు అల్పాహారం అందజేశారు. వారితో కలిసి అయ్యప్ప పూజలో పాల్గొన్నారు, అల్పాహారం ఆరగించారు. ఈ సందర్భంగా ఖాదర్ అలీ మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా ఈ విధంగా అయ్యప్ప స్వాములకు ప్రతి ఏటా అన్నదానం, అల్పాహారం అందజేత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మనుషులందరూ ఒకటేనని అందరూ సోదర భావంతో ఉండాలన్నదే తమ ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెవెన్ టెంపుల్స్ చైర్మన్ గండికోట విజయకుమార్ , గురు స్వాములు ఆనంద్, సహదేవ్ , రవితేజ , ఎల్లయ్య, లక్షమన్,శ్యామ్,శ్రీనివాస్,సిద్దు,రమేష్,పరమేశ్,కన్నె స్వాములు, కత్తి స్వాములు, గంట స్వాములు, గద స్వాములు, పేరు స్వాములు, నాగరాజు, కిరణ్, రాజేష్, గణేష్, మణికంఠ, సత్తి, మహేష్ దాదాపు 60 మంది స్వాములు పాల్గొన్నారు.


# శ్రీ సత్యదేవా సహిత అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ

**మానవ జన్మలో దైవ సేవ తో పాటు మానవసేవ కూడా ప్రతి ఒక్కరు చేయాలి**









వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 07 : అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణను పాలడుగు వెంకటేశం గుప్తా - రజిత కుమారుడు సాత్విక్ జన్మదినోత్సవం మరియు మువ్వా సుదీర్ - డాక్టర్ ప్రియాంక దంపతులు వారి కూతురు జస్రత జన్మదినోత్సవం సందర్భంగా వారికుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ నిర్వహించినారు ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారు. అన్నప్రసాద వితరణ దాతలు మాట్లాడుతూ ఈ ప్రకృతిని సృష్టించిన భగవంతుడు ఎంతో గొప్పవాడు భగవంతుడు చూస్తలేడు అని మానవ జన్మలో మనం ఎన్నో తప్పులు చేస్తుంటాము మనలను నడిపిస్తున్నదే ఆ భగవంతుడని మర్చిపోతున్నాం ఏదో ఒక రోజు ఆ భగవంతుడు మన చేసిన తప్పులకు ప్రతిఫలం తప్పక చూపిస్తాడు అందువలనే మనం దైవం మార్గంలో నడుస్తూ మంచిని స్వీకరిస్తూ చెడును ద్వేషిస్తూ మంచి మార్గంలో నడవాలని దైవ సేవతో పాటు మానవసేవ చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి, గురుస్వాములు తుర్పటి శంకర్, చింతల సాయిలు,దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, కామిశెట్టి చంద్రశేఖర్, అంతటి రాముగౌడ్,దాచేపల్లి శ్రీనివాస్, నాంపల్లి శ్రీను, గుర్రం వెంకటేశం, సుక్క సుదర్శన్,పెద్దగోని రమేష్ గౌడ్,ఉష్కాగుల నాగరాజుగౌడ్,కోడేం రాములు, పబ్బు కుమార్,బొరేం దయాకర్ రెడ్డి, తిరందాసు జగన్నాథం, కుంటల శశికాంత్,పల్సం రాజేష్ గౌడ్, పాశం కృష్ణ, పాలమకుల అశోక్, కేతరాజు మహేష్, దోర్నాల పాండు, కదారి నరసింహ,శ్రీను, అనిల్,తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ

సంస్థాన్ నారాయణపూర్, డిసెంబర్ 07:(వార్తమిర్రర్) : సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ మణికంఠ సన్నిధానంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములకు సురెపెల్లి శివాజీ శాంత దంపతులు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ చేసే అవకాశం రావడం తమ పూర్వజన్మ సుకృతమని శివాజీ శాంత దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా శివాజీ శాంత దంపతులకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని గురుస్వాములు దీవించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు సోమనబోయిన ఐలయ్య, చిలువేరు జంగయ్య, దూసరి వెంకటేష్, చిలువేరు సాయి బాబా, చిలువేరు యాదయ్య, ఏపూరి మహేష్.అయ్యప్ప భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ యువజన కాంగ్రెస్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన చింతల శివప్రసాద్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 07 : రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరులు విజయం సాధించారు.రాజగోపాల్ రెడ్డి ప్రధాన అనుచరుడు చౌటుప్పల్ మున్సిపాలిటీ లింగారెడ్డి గూడెం ఒకటో వార్డుకు చెందిన చింతల శివప్రసాద్ యువజన కాంగ్రెస్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శిగా ఘనవిజయం సాధించాడు.తన విజయానికి సహకరించిన జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి,ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లకు ఎన్నికకు కష్టపడ్డ ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాపాలనలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లు: కె ఎల్ ఆర్

### ఆడపడుచులకు ప్రతీరూపం తెలంగాణ తల్లి విగ్రహం



వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ).. డిసెంబర్ 7 : సబ్బండ వర్గాలకు మేలు చేసే పార్టీ ఒక్క కాంగ్రెస్సేనని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్నందున కె ఎల్ ఆర్ పత్రిక ప్రకటన విడుదల చేశారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డుల కోసం పేదలు ఎదురు చూశారని కిచ్చెన్నగారు గుర్తు చేశారు. ఏడాదిలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కి దక్కుతుందని సంతోషం వ్యక్తం చేశారు లక్ష్మారెడ్డి.త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చారు. కొన్ని టెక్నికల్ ప్రాబ్లమ్స్ వల్ల కొద్దిమందికి మాత్రమే రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్ రావటం లేదని కేఎల్ఆర్ సూచించారు.తెలంగాణ అస్తిత్వానికి, ఆడప డుచులకు ప్రతీరూపంగా సచివాలయంలో ఏర్పాటు చేయబోయే తెలంగాణ తల్లి విగ్రహం చరిత్రలో నిలుస్తుందని కిచ్చెన్న ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే పంచాయతీ ఎన్నికల్లో సమగ్ర కులగణన సర్వే ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం అధిక స్థానాలు కేటా యించే అవకాశం ఉందని కె ఎల్ ఆర్ చెప్పారు.మరో నాలుగేళ్లలో పంటల సాగు, ఉద్యో గాల కల్పన, అభివృద్ధి, సంక్షేమంలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందని కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి భరోసా ఇచ్చారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఫోర్త్ సిటీ, గ్రీన్ ఫార్మా వల్ల యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుతాయన్నారు. భారీ రోడ్డు విస్తరణ, మెట్రో వల్ల రైతుల భూముల ధరలు కోకాపేటను తలపిస్తాయని హర్షం వ్యక్తం చేశారు.

## ఆక్రమణలపై ఉక్కు పాదం మోపిన హెచ్ఎండీఏ అధికారులు

వార్త మిర్రర్ శంషాబాద్ : ఆక్రమణలపై ఉక్కు పాదం మోపిన హెచ్ఎండీఏ. అధికారులు. శనివారం ఉదయం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హెచ్ఎండిఏ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలను నీలమట్టం చేశారు. పోలీస్ బందోబస్తుతో కూల్చివేసిన అధికారులు ప్రభుత్వ భూముల్లో షెడ్లు వేసిన అక్రమార్కులు. ఉన్న హెచ్ఎండీఏ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టారని ఫిర్యాదు రావడంతో ఇవాళ హెచ్ఎండీఏ అడిషనల్ కలెక్టర్ షర్మిల ఆధ్వర్యంలో కూల్చివేతలు చేపట్టారు. ఎయిర్ పోర్ట్ ఫ్లైఓవర్ నిర్మించే సమయంలో ర్యాంపు చుట్టూ ఉన్న భూములను హెచ్ఎండీఏ అప్పట్లోనే స్వాధీనం చేసుకుందని ఆమె తెలిపారు. కానీ కొందరు అక్రమార్కులు ఆ భూముల్లో షెడ్లు నిర్మించారని చెప్పారు. కూల్చిన స్థలంలో మళ్లీ అక్రమ నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.




## ప్రజా సమస్యలను పరిష్కరించాలి

### ::: ముఖ్యమంత్రికి జూలకంటి వినతి

మిర్యాలగూడ, డిసెంబర్ 7 :-( వార్త మిర్రర్) : ప్రజా సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు శనివారం దామరచర్ల మండలం యాదాద్రి ధర్మల్ ప్రాజెక్టుకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు పట్టణంలోని మధ్యలో ఉన్న రాంనగర్ లో వేల టన్నుల చెత్త పెద్ద పదార్థాలు అక్కడ వేయడం తోపాటు చెత్తను కాల్చడం వల్ల కాలుష్యం విషవాయువు ప్రజలు అనారోగ్యాల పాలౌతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. స్థానికంగా కాలనీ ప్రజలు ఉండలేక దూరప్రాంతాలకు వలచేలుతున్నారని ఈ విషయంపై ఎన్నిసార్లు అధికారులకు వివరించిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు ఎన్నికల ముందు సాగర్ ఎడమకాల వర్ణ లెఫ్ట్ ఇరిగేషన్లు ప్రాజెక్టులు అంతర్భాగంగా ప్రభుత్వమే నడుపుతుందని హామీ ఇచ్చారని ఇప్పుడు అధికారంలో ఉండడం వల్ల లిఫ్టులను మరమ్మతులు చేసి ప్రభుత్వం నిర్వహణ చేసి రైతుల ఇబ్బందులను తొలగించాలని కోరారు. లిఫ్టను ను పూర్తిస్థాయిలో ఆధునికరించేందుకు నిధులు కేటాయించాలన్నారు. లిఫ్టుల నిర్వహణకు ఆపరేటర్లను సిబ్బందిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. మిర్యాలగూడ పట్టణంలో ఉన్న డంపింగ్ ఆడును తొలగించి వేరే చోటుకు మార్చాలన్నారు. యాదాద్రి ధర్మం పవర్ ప్లాంట్ లు భూములు కోల్పోయిన రైతులు అందరికీ ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు దామచర్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లో యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలన్నారు సి ఎస్ ఎస్ ఆర్ కింద వైటిపిఎస్ ను అనుకొని ఉన్న గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు . అరుణల వారందరికీ ఇందులో మీ ఇల్లు భరోసా అందించాలని పెండింగ్లో ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేయాలన్నారు. దామరచర్ల మండలంలో పాత రైల్వే స్టేషన్ ను పునర్ధరించి రైతుల రాకపోకలను అయ్యే విధంగా చూడాలన్నారు. మండలంలో అన్ని లింకు రోడ్లను మరమ్మతు చేపట్టి బీటీ రోడ్లు వేయాలన్నారు పోడు భూమి సాగు చేసుకున్న రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. ఆయన వెంట సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రవి నాయక్, వినోద్ నాయక్, నాయకులు పాపా నాయక్, ఎర్రనాయక్, బైరం దాయనంద్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా సికింద్రాబాద్ జాన్సన్ స్కూల్ 45వ వార్షికోత్సవ వేడుకలు






సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 7.... తల్లిదండ్రులు సెల్ ఫోన్ మోజులో పడి పిల్లలతో ఎక్కువ సమయం కేటాయించడం లేదని దీంతో పిల్లలు మానసికంగా, శారీరకంగా ఎదుగలేకపోతున్నారని నగర ట్రాఫిక్ అడిషనల్ కమీషనర్ విశ్వప్రసాద్ అన్నారు. సికింద్రాబాద్ జాన్సన్ గ్రామర్ స్కూల్ 45వ వార్షికోత్సవ వేడుకలు మెట్టుగూడా రైల్వే ఆఫీసర్స్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్వప్రసాద్ పిల్లలకు పలు సూచనలు చేశారు. తల్లిదండ్రులు సంపాదిన బిజీలో పడి పిల్లలకు సమయం కేటాయించడంలేదన్నారు. కేవలం బోజనం చేసినప్పుడు మాత్రమే కలుస్తున్నారే తప్ప వారిని బయటి తీసుకవేళ్ళి వారితో సమయం కేటాయిస్తే పిల్లలలో ఎంతో మార్పు వస్తుందని అన్నారు. పుష్ప సినిమా కోసం ఒక్కసారి 5 వేల మద్ రోడ్లపైకి వచ్చారని ట్రాఫిక్ కంట్రోల్ చేయడం ఇబ్బందిగా మరిందని సినిమాలను ఎప్పుడైనా చూసుకోవచ్చని, ట్రాఫిక్ కు ప్రజలకు ఇబ్బంది కల్గించడం సరియైంది కాదని అని అన్నారు. పిల్లల భవిష్యత్ కోసం తల్లిదండ్రులు ఒక్క ప్రణాళికతోటి ఆలోచించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతాఫల్మండి కార్పొరేటర్ సామల హేమ తో పాటు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 45 వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.

# యాదాద్రి పవర్ ప్లాంటును జాతికి అంకితమిచ్చిన సీఎం రేవంత్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : తెలంగాణ సిగలో మరో మణిహారం చేరింది విద్యుత్తు సరఫరాలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో నిలవనుంది, రాష్ట్ర విద్యుత్ అవస రాలను తీర్చేందుకు యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లోని 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెండో యూనిట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జాతికి అంకితం చేశారు. థర్మల్ స్టేషన్‌లోని పైలాన్‌ను ముఖ్యమంత్రి తమ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రఘువీర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. యాదాద్రి థర్మల్ స్టేషన్‌లోని 800 మెగావాట్ల రెండో యూనిట్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి పూజలు నిర్వహించారు. పవర్ ప్లాంట్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను సీఎం, మంత్రులు తిలకించారు.నల్గొండ జిల్లాలోని దామరచర్లలోని యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్‌లో మొత్తంగా 5 యూనిట్లు ఉన్నాయి. ఒక్కో యూనిట్ సామర్థ్యం 800 మెగావాట్ల స్థాపిత ఉత్పత్తి సామర్థ్యం తో నిర్మిస్తున్నారు. ఇందులో ఇప్పటికే మొదటి యూనిట్ గతంలో ప్రారంభం కాగా, ఇవాళ రెండో యూనిట్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిం చారు. 72 గంటలపాటు నిరంతరాయంగా విద్యుత్తు ఉత్పత్తి కొనసాగిన అనంతరం యూనిట్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేయనున్నారు. ఈ ప్లాంట్ నుంచి త్వరలోనే 1600 మెగావాట్ల విద్యుత్ గ్రిడ్‌తో అనుసంధానం కానుంది.



# జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ స్కూలులో కీర్తిశేషులు చీమల కొండ నరేష్ స్మారక 4 లక్షల విలువైన కంప్యూటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేసిన మిత్రబృందం





మిర్యాలగూడ డిసెంబర్ 7:-(వార్తమిర్రర్) : కీ.శే. చీమల కొండ సురేష్ (డైరెక్టర్ అడ్వాన్స్ ఆటో పార్ట్స్ కంపెనీ, అమెరికా) స్మారక కంప్యూటర్ ల్యాబ్ ని మిర్యాలగూడకు చెందిన వనమాల దుర్గాప్రసాద్ (అమెరికన్ సాఫ్ట్వేర్ ఉద్యోగి) మిత్రులు వికాస్ నేతృత్వంలో లక్ష్మి ,సైదిరెడ్డి ,సురేందర్ రమేష్, సాంబయ్య ,శ్రీను మమత మిత్ర బృందం శనివారం బకాల్వాడ జడ్పి ఉన్నత పాఠశాలలో సుమారు 4 లక్షల విలువైన 9 కంప్యూటర్లను, టీవీని వనమాల దుర్గాప్రసాద్ పేరిట ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కంప్యూటర్ లాబ్ ను ప్రముఖ వ్యాపారవేత్త రంగా రంజిత్ ప్రారంభించగా ఆయన సతీమణి మాధవి టీవీ వీడియో క్యామ్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.కరుణాకర్రెడ్డి మాట్లాడుతూ బకాల్వాడ జడ్పి ఉన్నత పాఠశాలలో అన్ని వనరులు వసతులున్న కంప్యూటర్ విద్య అందుబాటులో లేకపోవడం వల్ల విద్యార్థులు కంప్యూటర్ విద్య అందుకోలేకపోతున్నారని దానికి దాతలు సహకరించి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని వారికీ కృతజ్ఞతలు తెలిపారు. కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన రంగా రంజిత్ మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకుని కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని భవిష్యత్తులో సాఫ్ట్వేర్ కొలువుల్లో పేద విద్యార్థులు స్థిరపడటం కోసం వనమాల దుర్గాప్రసాద్ మిత్రులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. సమావేశంలో వెబ్ క్యామ్ ని ప్రారంభించిన మాధవి, మమత, సురేందర్, శ్రీను సాంబయ్య, వికాస్ లక్ష్మి, సైదిరెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తులో మరిన్ని అవసరాల్ని తీరుస్తామని భవిష్యత్తులో స్థిరపడటానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల తరఫున ఎన్ఎస్పి క్యాంప్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థి వనం దుర్గాప్రసాద్ సాఫ్ట్వేర్ రంగంలో స్థిరపడి ప్రభుత్వ పాఠశాల పేద పిల్లల అభ్యున్నతి కోసం కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయడం అత్యంత ప్రశంసనీయమని ప్రభాకర్ కస్తూరి అన్నారు. దుర్గాప్రసాద్ మిత్రబృందం కోరినట్లుగా పాఠశాల పేద విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించడానికి ఇన్స్ట్రక్టర్ గా ముందు కొచ్చిన పాఠశాల హిందీ సహోపాధ్యాయుడు అజ్మత్ ఖాన్ ను దుర్గాప్రసాద్ మిత్రబృందం , హెచ్ఎం కరుణాకర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా కంప్యూటర్ ల్యాబ్ కు సహకరించిన రంజిత్, మాధవిలు, రమేష్, లక్ష్మి, వికాస్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్టాప్ ను షాలువాలతో సత్కరించగా, ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డిని దుర్గాప్రసాద్ మిత్ర బృందం సన్మానించారు. సమావేశంలో రాజు. శ్రీనివాస్ రెడ్డి, పద్మావతి, రాంబాయి, మక్లా ,శివ, నెహ్రూ, శ్రీను, సునీత, దయాకర్ రెడ్డి, శ్రీనివాస్, పిడి సైదులు, యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

## ఆలయం తాళాలు పగలగొట్టి మూడు పంచలోహ విగ్రహాల చోరీ

మిర్యాలగూడ డిసెంబర్ 7:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం లారీ అసోసియేషన్ భవనం సమీపం సాగర్ రోడ్లోని శివాలయంలో శుక్రవారం రాత్రి సుమారు 9:30 గంటలు 11:30గంటల మధ్య ఆలయ తాళాలు పగలగొట్టి గుర్తుతెలియని దొంగలు మూడు పంచలోహ విగ్రహాలు, శఠగోపం దొంగిలించుకెల్లారు. ఆలయ పూజారి వీరభద్రయ్య ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు ఎస్ఐ పి.లోకేష్ శనివారం తెలిపారు. వాటి విలువ సుమారు 60 వేల రూపాయలు ఉంటాయని తెలిపారు.





## ఓబీసీలకు జరుగుతున్న అన్యాయాలపై దేశ రాజధానిలో గళమెత్తిన బీసీ నేత లింగంగౌడ్

మిర్యాలగూడ డిసెంబర్ 7:- (వార్త మిర్రర్ ప్రతినిధి) ఓబీసీలకు విద్యా, ఉద్యోగ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, రిజర్వేషన్లపై పరిమితి ఎత్తివేయాలని, జనాభాలో సగానికి పైగా ఉన్న ఓబీసీలకు విద్యా ఉద్యోగ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని కోరుతూ న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఢిల్లీకి బయలు దేరి వెళ్ళడం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ధర్నాలో మిర్యాలగూడకు చెందిన లింగంగౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీసీల కంటే తక్కువ మార్కులు వచ్చిన అగ్రకులాల వారికి (ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఉన్నవారికి) ఉద్యోగాలు వచ్చాయని అగ్రకులాల జనాభా 6 శాతం ఉంటే వారికి పది శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారని, కానీ దేశవ్యాప్తంగా ఓబీసీల జనాభా 50% పైగా ఉంటుందని రిజర్వేషన్ల శాతం మాత్రం 27 శాతం మాత్రమే కనుక ఓబీసీలకు కూడా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని జాజుల డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తాటికొండ విక్రం బాలగోని బాలరాజు, ఐలి వెంకన్న కుల్కచర్ల శ్రీనివాస్, కుందారం గణేశ చారి ఈడిగ శ్రీనివాస్, నరసింహనాయక్, నాగరాజు పాల్గొన్నారు



## ప్రజా పాలన విజయోత్సవ సభకు తరలిన ఎమ్మెల్యేబాలు నాయక్, కార్యకర్తలు

దేవరకొండ డిసెంబర్ 07 వార్త మిర్రర్ : ప్రజా ప్రభుత్వం కొలువుదీరి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా శనివారం నాడు నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కాలేజీ మైదానంలో జరగనున్న ప్రజా విజయోత్సవ సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విచ్చేయుచున్న సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ కుటుంబ శ్రేణులతో కలిసి సభకు బయలుదేరిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.వారితో పాటు నియోజక వర్గ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా విజయం సాధించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నీ కలసిన జక్కిడి శివ చరణ్‌రెడ్డి

### సంవత్సర పాలన పట్ల ప్రచురించిన పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్, శివచరణ్‌రెడ్డి



ఎల్బీనగర్,7 డిసెంబర్ : తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలు వెలువడిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో రాష్ట్ర యువజన విభాగం కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జెక్కిడి శివ చరణ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు. ముఖ్యమంత్రి ఆశీస్సులు తీసుకొని పలు జిల్లాల నుండి గెలుపొందిన అభ్యర్థుల ను మరియు రాష్ట్ర నూతన కమిటీని ముఖ్యమంత్రి జక్కిడి శివ చరణ్ రెడ్డి పరిచయం చేశారు. యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో అత్యధిక ఓట్ల మెజారిటిని నమోదు చేసుకున్న జక్కిడి శివ చరణ్ రెడ్డి ని అభినందించి శాలువాతో ఘనంగాముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సత్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి, మరియు ఆరు గ్యారెంటీ హామీల అమలుపై జక్కిడి శివ చరణ్ రెడ్డి ప్రచురించిన ప్రజా పాలన పుస్తకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.

# యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన కొర్ర రాంసింగ్‌నాయక్

దేవరకొండ డిసెంబర్ 07 వార్త మిర్రర్ : గత 2 నెలలుగా సామాజిక మాధ్యమం ద్వారా జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలో 5700 ఓట్లతో గెలిచి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఈనెల 4 వ తేదీన వెలువడిన ఫలితాల్లో ఎన్నికైనట్లు తెలిపారు. గతంలో విద్యార్థి సంఘంలో చురుకైన పాత్ర పోషించిన రాంసింగ్ ఎన్ ఎస్ యు ఐ లో జాతీయ స్థాయికి ఎదిగారు. తరువాత యువజన కాంగ్రెస్ లోను రాష్ట్ర ప్రదాన కార్యదర్శి గా పనిచేసారు. గతంలో ప్రతిపక్ష పార్టీలో ఉన్నప్పుడు బీఆర్ యెస్ పార్టీపై అనేక ఉద్యమాలు చేశారు. యూవజన కాంగ్రెస్ జాతీయ స్థాయిలో నిర్వహించిన కార్యక్రమంలో ఢిల్లీలో అనేక కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆయన గతంలో మిర్యాలగూడ దేవరకొండమక్తల్ నారాయణా పేట. సత్తుపల్లి. మును గోడు. నియోజకవర్గాలకు ఇంచార్జి గా పనిచేసారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలో నల్గొండ పార్లమెంట్ ఇంచార్జి గా పనిచేసారు. మొదటి నుంచి దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ కి ప్రియ శిష్యుడిగా. అత్యంత నమ్మకస్థుడిగా పేరును సంపాదించారు. డిసెంబర్ నెలలో యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా పోటీచేసి 5700 ఓట్లతో ద్వితీయ స్థానంలో నిలిచారు. కాగా రాంసింగ్ నాయక్ సతిమతి మైనంపల్లి ఎంపీటీసీ గా కొనసాగారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యేలు బాలునాయక్ జయవీర్ రెడ్డి. బత్తుల లక్ష్మారెడ్డి.డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదంతో నగర వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల్లో మెగా టీచర్స్-పేరెంట్ మీటింగ్‌లు



విశాఖపట్నం వార్త మిర్రర్ : వెస్ట్ సబ్ డివిజన్ పరిధిలో గల అరిలోవ, శ్రీ కృష్ణా పురం వద్ద గల శ్రీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సోషల్ & వెల్ఫేర్ రెసిడెన్సీ జూనియర్ కాలేజీ &, స్కూల్ కు నగర పోలీసు కమిషనర్ హాజరై మెగా టీచర్స్-పేరెంట్ మీటింగ్ నిర్వహించి, "డ్రగ్స్ వద్దు బ్రో" పోస్టర్ ను ప్రదర్శించి, స్లోగన్ అయిన "డ్రగ్స్ వద్దు బ్రో" ను విద్యార్థులతో పలికించారు. సుమారు 600 మంది పైగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో సిపి గారు మాట్లాడుతూ యువతే దేశ భవిష్యత్, డ్రగ్స్ వంటి నిషేధిత పదార్థాలు వారి ఆరోగ్యం, ఆర్థిక పరిస్థితి, వ్యక్తిత్వాన్ని ధ్వంసం చేస్తాయని. ఈ సమస్యను ఎదుర్కోవాలంటే కుటుంబం, పాఠశాల, సమాజం మూడు స్థాయిల్లో కూడా అవగాహన ఉండాలని, పోలీసులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పనిచేస్తే డ్రగ్స్ విస్తరణను అడ్డుకోవచ్చు. మన పిల్లలు మన బాధ్యత. వారిని తప్పుదారుల్లోకి మళ్ళకుండా ప్రతి క్షణం ప్రేమతో, అవగాహనతో , అప్రమత్తతో పెంచుదామని , సమాజంలో ప్రతి ఒక్కరు డ్రగ్స్ సమస్యను ఎదుర్కోవడానికి బాధ్యత వహించాలనీ తెలిపారు. మీ పరిసర ప్రాంతాలలో లేదా మీ పాఠశాలలో లేదా ఏ ఇతర ప్రదేశాలలో డ్రగ్స్ వాడకం లేదా అమ్మకం ఉన్నట్లు అనుమానం కలిగితే సిపి గారి పర్సనల్ ఫోన్ 7995095799 నంబరుకు ఫోన్ లేదా వాట్సాప్ ద్వారా తెలియపరచగలరని విజ్ఞప్తి చేయడం జరిగినది లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ లో కానీ డయల్ 112 లేదా సమాచారం అందించి డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు మీ వంతు కృషి చేయాలని కోరారు.

# రాజకీయాలకు అతీతంగా శరవేంగంగా అభివృద్ధి

## 66వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్



విశాఖపట్నం వార్తమిర్రర్ : కుల,మత-వర్గ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపట్టడమే తన లక్ష్యమని 66వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ అన్నారు..వార్డులో సుమారు 2కోట్ల18లక్షల రూపాయల వ్యయంతో బీసీ రోడ్డు-1,అజిమాబాద్,సీతారాం నగర్,కైలాష్ నగర్,ఇందిరా కాలనీ సచివాలయ పరిదిలో నూతన రోడ్లు,కాల్వలు, నూతన కల్వర్టులకు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం శాసనసభ్యులు శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పనకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రధాన,రోడ్లు కాల్వలు సరిగా లేకపోవడం వలన భారీ వర్షాల సమయంలో అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో యుద్ధప్రాతిపదికన పనులు చేపడుతున్నట్లు తెలియజేసారు. కార్పొరేటర్ ఇమ్రాన్ మాట్లాడుతూ వార్డులో గత 3 సంవత్సరాల కాలం నుండి అనేక అభివృద్ధి పనులు చేస్తూ జీవీఎంసీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తూ వస్తున్నామని అలాగే స్థానిక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు సహాయసాకారాలతో మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదిరెడ్ల ఈశ్వరరావు,కరణం వేణుగోపాలరావు,దుబాయ్ బాధ,కర్రిజగన్మోహన్,షఫీ భాయ్,రెడ్డి జగన్నాధం,కుప్పిలి సత్యనారాయణ,నసిర్,ఖాజా,ఉరుకుటి అప్పారావు,సిద్దయ్య,ఉమాదేవి,షకీలా,ఫాతిమా,లక్ష్మీ,దేవి,ప్రభుత్వ కూటమి నాయకులు మాజీ కార్పొరేటర్ రఫీ,గోమాడా వాసు,లంక లత,గంధం వెంకటరావు,భాష్యం త్రినాథ్, నాగేశ్వరరావు,గుడెపు సత్యనారాయణ,అవాల శివ,పవన్,జీవీఎంసీ అధికారులు,సచివాలయ సిబ్బంది,డ్వాక్రా ఆర్.పిలు,సానిటరీ సిబ్బంది,కార్యకర్తలు,అభిమానులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# బాల మల్లేష్ మరణం విప్లవోద్యమాలకు తీరని నష్టం ప్రొఫెసర్ హరగోపాల్



వార్త వార్త మిర్రర్ : బాల మల్లేష్ మరణం విప్లవోద్యమాలకు తీరని నష్టం ప్రొఫెసర్ హరగోపాల్ . అన్నారు శనివారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హోటల్లో సిపిఐ నాయకుడు బాల మల్లేష్ మరణం చెందిన ఎన్ బాల మల్లేష్ మరణం విప్లవ పోరాట కమ్యూనిస్టు హోటల్లో ఏర్పాటు చేశారు ఈ సంతాప సభకు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. పుట్టుక చావు సాధారణమైన విషయాలే కానీ పేదల కోసం అనునిత్యం పోరాడుతూ ప్రజా జీవితమే తన జీవితంగా భావించే ప్రజల కోసం పనిచేసే అశువులు బాసిన నాయకుల జీవితాలు త్యాగాలతో కూడుకున్నవి అని ఆయన అన్నారు. సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ భాష .సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఒక్క రోజైనా ఒక్కసారైనా కమ్యూనిస్టుగా జీవిస్తే ఆ విలువే వేరు అని వారు అన్నారు కమ్యూనిస్టుల ప్రతి అడుగు ప్రజల కోసమే వారు అన్నారు. బి కే ఎం యు జాతీయ ప్రధాన కార్యదర్శి నిర్మల్ పాండే. సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి. డీకేఎంయు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట రాములు సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్ సిపిఐ కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగ్ రావు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు కావలి నరసింహా ముత్యాల యాదిరెడ్డి కే రామస్వామి బి కే యం యు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య బి కే యం యు రాష్ట్ర కార్యదర్శి సృజన్ కుమార్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి రామకృష్ణ సామిడి శేఖర్ రెడ్డి ప్రభు లింగం భారతరాజు నరసింహా శంషాబాద్ సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి తదితరులు పాల్గొన్నారు

# సువెన్ ఫార్మా చేతికి అమెరికా సంస్థ!

హైదరాబాద్, డిసెంబర్ 7: రాష్ట్రానికి చెందిన సువెన్ ఫార్మాస్యూటికల్..అమెరికా కేంద్రస్థానంగా కార్యకలాపాలు అందిస్తున్న ఎన్‌జే బియో ఇండస్ట్రీలో మెజార్టీ వాటాను కొనుగోలు చేయబోతున్నది. 64.4 మిలియన్ డాలర్లతో(రూ.500 కోట్లకు పైమాటే) ప్రింజెక్షన్, ఎన్‌జే బియోలో 56 శాతం వాటాను కొనుగోలు చేస్తున్నట్లు సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. ఈ లావాదేవీ ఏడీసీ వంటి అభివృద్ధి చెందుతున్న పద్ధతుల్లో ఎండ్-టు-ఎండ్ సొల్యూషన్‌లను అందించే టెక్నాలజీకి అనుగుణంగా ఉన్నదని సువెన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ వివేక్ శర్మ తెలిపారు. ఈ ఒప్పందం ఈ నెల చివరినాటికి పూర్తికాగలదన్న విశ్వాసాన్ని వ్యక్తంచేశారు.






## మహిళా పారిశ్రామికవేత్తలకు చేయూత

### ::: ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

అమీర్‌పేట్, డిసెంబర్ 7 : మహిళా పారిశ్రామికవేత్తలకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూతనందిస్తున్నదని ఉపముఖ్యమంత్రి డాక్టర్ మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (టెక్కీ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మహిళా పారిశ్రామికవేత్తలు, మహిళా సంఘాలచే రూపొందించిన ఉత్పత్తుల ప్రదర్శనను మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డీ సీతక్కతో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. సౌరశక్తి విద్యుత్ యూనిట్ మొదలు వస్త్ర, ఆహార, ఆరోగ్యం వంటి 17 విభాగాలకు చెందిన 70 పైగా స్టాళ్లు కొలువుదీరాయి. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. మహిళా పారిశ్రామికవేత్తలు రూపొందిస్తున్న ఉత్పత్తులకు మార్కెటింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూతనందిస్తున్నదని, ఇందుకోసం ప్రతి యేటా వడ్డీ లేని రుణంగా రూ. 20 వేల కోట్ల ఆర్థిక చేయూతను మహిళల కోసం వెచ్చించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఆ విధంగా వచ్చే ఐదేండ్లలో రూ. లక్ష కోట్లతో రాష్ట్రంలోని కోటి మంది మహిళలకు ఆర్థిక ప్రగతి బాటలో పయనించి కోటీశ్వరులుగా ఎదగాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రకృతి సహజమైన వస్తువుల వినియోగంతో మహిళలు రూపొందించిన ఈ ఉత్పత్తులకు డిమాండ్ నెలకొన్నదని, మహిళలు ఈ తరహా ఉత్పత్తుల తయారీని మరింత విస్తృతం చేసేందుకు ప్రభుత్వం ద్వారా అందివస్తున్న వడ్డీలేని రుణాలను అందిపుచ్చుకోవాలని, తాము ఉపాధి పొందుతూ మరింత మందికి ఉపాధి కల్పిస్తున్న తీరు ఆదర్శమని సీతక్క చెప్పారు.

## మారుతి కార్ల ధరలు మరింత పైకి

### 4 శాతం వరకు పెంచబోతున్న సంస్థ




న్యూఢిల్లీ, డిసెంబర్ 6 : కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ కూడా కొనుగోలుదారులకు షాకిచ్చింది. నూతన సంవత్సరంలో వాహనాలు కొనుగోలు చేసేవారి జేబులకు మరిన్ని చిల్లులు పడనున్నాయి. జనవరి నుంచి కార్ల ధరలను 4 శాతం వరకు పెంచుతుండటమే ఇందుకు కార ణం. ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు నిర్వహణ ఖర్చులు అధికమవడం వల్లనే కార్ల ధరలు పెంచాల్సి వస్తున్నదని కంపెనీ బీఎస్ఈకి సమాచారం అందించింది. సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో ఆయా మాడళ్లు నాలుగు శాతం వరకు పెరగనున్నాయి. ఫారెక్స్ మార్కెట్లో కరెన్సీ హెచ్చుతగ్గుదలకారణంగా సంస్థపై పడుతున్న అదనపు భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా కొంతమేర ధరలు పెంచినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం సంస్థ ఆల్టో నుంచి మల్టీ-యుటిలిటీ వాహనమైన ఇన్విక్టో మాడల్‌ను దేశీయంగా విక్రయిస్తున్నది. ఇప్పటికే హ్యుందాయ్ మోటర్ రూ. 25 వేల వరకు ధరలు పెంచగా, లగ్జరీ కార్ల తయారీ సంస్థయైన మెర్సిడెజ్-బెంజ్, బీఎండబ్ల్యూ, ఆడీలు తమ వాహన ధరలు పెంచుతున్నట్లు ఇప్పటికే ప్రకటించాయి కూడా. మహీంద్రా, ఎంజీ మోటర్ కూడా వాహన ధరలను పెంచబోతున్నట్లు ప్రకటించాయి. జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు తెలిపింది. రవాణ ఖర్చులతోపాటు ఇతర ఖర్చులు పెరగడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని పేర్కొంది.



## చెక్కు ఇచ్చి చేతులు దులుపుకుంటే ఊరుకునే ప్రసక్తి లేదు: సబితా ఇంద్రారెడ్డి

### కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. డిసెంబర్ 7 : మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ మండల కార్యాలయంలో 113 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన లిబిమాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని అందులో భాగంగానే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం అని ఆడపిల్ల పెళ్లి చేసి అప్పులు తెచ్చి పెళ్లి చేసిన ఆడపిల్లలందరూ కూడా కళ్యాణ లక్ష్మి చెక్కు ఎప్పుడు వస్తుంది అని అంతేకాకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీ తులం బంగారం ఎప్పుడు ఇస్తారు అనే వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారని మీరు చెక్కిచ్చి చేతులు దులుపుకుంటే ఊరుకునే ప్రసక్తి లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించిన సబితా ఇంద్రారెడ్డి సంవత్సర కాలంగా ఎన్ని చెక్కులు పంపిణీ చేసిన అన్ని కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం బాకీ ఉందని తెలిపారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ ఎమ్మార్వో ఇందిరా దేవి, బడంగ్పేట్ మున్సిపల్ కమిషనర్ పి సరస్వతి ఫ్లోర్ లీడర్ అర్జున్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, పెద్ద బావి ఆనంద్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ సాంబశివ తదితరులు పాల్గొన్నారు.



## ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో తండాలలో విస్తృత తనిఖీలు

### 14 లీటర్ల సారాయి 252 కేజీల బెల్లం 40 కేజీల పటిక స్వాధీనం

దేవరకొండ డిసెంబర్ 07 వార్త మిర్రర్: దేవరకొండ ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం నాడు కొండమల్లేపల్లి మండలంలో విస్తృత తనిఖీలను చేపట్టారు. ఈ తనిఖీలలో భాగంగా కొండమల్లేపల్లి మండల పరిధిలోని కేశ్య తండా, మేగ్ల తండాలలో దాడులు నిర్వహించగా 14 లీటర్ల సారాయి 252 కేజీల బెల్లం 40 కేజీల పటికను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా నిల్వ ఉంచిన నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసు మాట్లాడుతూ సారా అమ్మకాలు నిర్వహిస్తున్న వారిపై సారా తయారీకి అవసరమైన బెల్లం మరియు పటిక అమ్మకాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని సీఐ తెలియజేశారు. తండాలలో గ్రామాలలో సారాయి విక్రయించే కొనుగోలు చేసే వారిపై ప్రభుత్వపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వారి ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా గ్రామాలలో సారాయి విక్రయించే వారిపై గ్రామస్తులు ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖకు సమాచారం అందించాలని అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని వారు తెలిపారు. వారితోపాటు ఎస్ఐ నరసింహ సాగర్ కృష్ణా వేణుగోపాలు రాము కానిస్టేబుల్ లు ఈ తనిఖీ లో పాల్గొన్నారు



## రాచకొండ స్వయంభు లింగేశ్వర హుండీ ఆదాయం లెక్కింపు

సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 7:( వార్త మిర్రర్) : నారాయణపూర్ మండల కేంద్రంలోని రాచకొండ శ్రీస్వయంభుశంభు లింగేశ్వర ఆదాయం (23,130-00 ) ఇరవై మూడు నూట ముప్ప రూపాయలుమాత్రమే ఈ కార్యక్రమంలో కార్య నిర్వహ ణాధికారి చిట్టెడి వెంకట్ రెడ్డి దేవాదాయ శాఖ భువనగిరిడి విజన్ పరిశి లకురాలు వెంకట లక్ష్మి, అర్చకులు శరత్ చంద్ర, లక్ష్మణాచారి సిబ్బంది రాజు ,మాజీ సర్పంచ్ భాంతమ్మ , నరసింహ, జనార్ధన్, లింగారెడ్డి భక్తులు పాల్గొన్నారు చిట్టెడి వెంకట్ రెడ్డి కార్యనిర్వహణాధికారి దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీస్వయంభుశంభులింగేశ్వరస్వామి దేవస్థానము.



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 7 :( వార్త మిర్రర్ ) నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన గంటిల పద్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకొని స్ఫూర్తి కళాశాల విద్యా సంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ 5000/- ఆర్థిక సహాయం అందజేత, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం చేతులమీదుగా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, చిలువేరు ముత్యాలు, ఉప్పల శ్రీను, ఎడ్ల సత్తయ్య, చిలువేరు శంకర్, సోమన బోయిన చంద్రశేఖర్, చిలువేరు వెంకులు, చిలువేలు శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.